


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
బుధవారం, 04 మార్చి 2026
పేజీలు 13

## హనుమంత వాహనంపై
# విహరించిన ఖాద్రీశుడు



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమత్ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా మంగళ వారం రాత్రి ఖాద్రీశుడు హనుమంత వాహనంపై తిరువీధుల్లో విహరించారు. కాగా చంద్రగ్రహణం సంద ర్భంగా స్వామివారి ఆలయాన్ని రాత్రి 7:30 నిమిషాలకు తెరిచి ఆలయంలోఅర్చకులు సంప్రోక్షణ, ఆలయశుద్ధి, పూజలు, అభిషేకాలు నిర్వహిం చారు. ఆపై ఆచార్య రిత్వికులు యాగ శాలలోని నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం స్వామి వారి ఉత్సవమూర్తిని మంట పోత్సవంకు తీసుకొచ్చారు. హనుమంత వాహనంపై విహరిస్తున్న శ్రీవారిని తిరుమల వీధుల్లో భక్తులు దర్శించు కోవడంతోపాటు కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకోవడం జరిగింది. హనుమాన్ వాహనంపై శ్రీవారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలుగుతాయని భక్తుల విశ్వాసం. స్వామివారు ఉత్సవ ఊరేగింపు సందర్భంగా కళాకారులు వాయిద్యాలు వాయిస్తూ.. పలువురు కళాకారులు భక్తి గీతాలు ఆలపించడంతోపాటు చెక్కభజ నలు, కోలాటం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హనుమాన్ వాహనంపై విహరిస్తున్న లక్ష్మీ నరసింహస్వామిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోవడం జరిగింది. భక్తుల కాలక్షేపం కోసం ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వెండి దండి శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. స్వామివారి ఉత్సవాన్ని పురస్కరించుకొని కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐడివి నారాయణరెడ్డి, అప్ గ్రేడ్ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు, పోలీస్ సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.

## రెండు బకెట్లతో
# రేషన్ బియ్యం తూకం

**బొమ్మనహల్, మేజర్ న్యూస్ :** బొమ్మనహల్ మండలం పరిధిలోని గోవింద్ వాడ చౌక ధాన్యపు డిపో షాప్ నెంబర్ 10లో కార్డు వినియోగదారులకు మంగళవారం డీలర్ రెండు బకెట్లు పెట్టి బియ్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో ఒక్క కార్డుదారునికి రెండు కేజీల వరకు తక్కువ ఇస్తూ మోసానికి పాల్పడుతున్నాడు. పేదవారికి సక్రమంగా బియ్యం వేయకుండా ఇష్టాను సారంగా ఒక బకెట్ బదులు రెండు బకెట్లు పెట్టి తూకం చేసి వినియోగదారులకు అందజేస్తున్నారు. తూనికల కొలతల అధికారులు ఈ ప్రాంతంలో దాడులు నిర్వహించాలని కార్డుదారులు డిమాం డ్ చేస్తున్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో డీలర్లు ఇష్ట రాజ్యాం గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.






# గోతుల మధ్య ప్రయాణం...
## త్వరలోనే మరమ్మతులంటున్న అధికారులు

**నార్పల మేజర్ న్యూస్ :** మండలంలోని నార్పల తాడిపత్రి రోడ్డు గుంతలు పడి శితిలావస్థ స్థితికి చేరాయి. అడుగు లోతు గుంతలు పడి వాహనాలకు రాకపోకల వల్ల ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిపై వందల సంఖ్యలో ప్రజలు, వాహనదారులు ప్రయాణిస్తుంటారు. ఇక రాత్రిపూట వాహనాలు నడపాలంటే ఎక్కడ గుంతలు ఉన్నాయో ఎక్కడ రోడ్డు బాగుందో ఎక్కడ దెబ్బతినిందో అని భూతద్దం వేసుకొని చూసే పరిస్థితి ఏర్పడింది. రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో ఈ రోడ్డుపై ప్రయాణించి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి ప్రాణాలు కోల్పోయారు. కేసేపల్లి గ్రామం వద్ద ముగ్గురు విద్యార్థులు రోడ్డు దెబ్బ తినడంతో ప్రమాదం జరిగి మృతి చెందారు. రహదారి గుంతలతో నిండి ఉండటంతో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు వృద్ధులు ఈ రోడ్డుపై ప్రయాణించి నరకం చవిచుస్తున్నారు. ఈ రోడ్డుపై కొత్తగా ప్రయాణించే వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరిగి గుంతలలో పడి గాయాలపాలై సంబంధిత అధికారులను, సంబంధిత స్థానిక ప్రజాప్రతి నిధులపై బహిరంగా విమర్శలు చేసి వెళుతున్నారు.

మిగతా 2లో



## పప్పుశనగ
# కొనుగోలుకు ఏర్పాట్లు
## - కాలవ

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఏపీ మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో బుధ వారం నుండి కనేకల్లు మండల కేంద్రంలో పప్పుశనగ కొను గోలు కేంద్రం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలియజేశారు. క్వింటాలు కనీస మద్దతు ధర రూ.5875గా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 7వేల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు ప్రభుత్వం అనుమతించిందన్నారు. రాయ దుర్గం నియోజకవర్గం పరిధి లోని కనేకల్లు మండల

03




ఆయారామ్.. గయారామ్.. గానే ప్రతినెల 1,60,000 వేతన స్వీకరణ..

# విధులకు డుమ్మా..



**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

అనంతపురం నగరపాలక సంస్థ లో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఇంజనీర్ విధులకు డుమ్మా కొడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 8 నెలలుగా సరిగ్గా హాజరు కాకుండానే ప్రతి నెల 1,60,000 వేతనం మాత్రం ఠాన్చనుగా స్వీకరిస్తున్నారు. ఆయారామ్.. గయారామ్.. విధంగా సాగుతోంది వ్యవహారం. దీంతో తోటి ఉద్యోగులు సైతం ఆయన తీరును బాహాటంగానే తప్పుపడుతున్నారు.

తనకు చాంబర్ లేదన్న నేపంతో టోకరా..

03

## కుమారి బాయికి బంగారు నంది పురస్కారం



కూడేరు మేజర్ న్యూస్ :- కూడేరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జీఎన్ఎమ్ గా పని చేస్తున్న కుమారి బాయికి ఒంగోలులో జరిగినజాతీయ పురస్కార వేడుకలలో. బంగారు నంది పురస్కారంతో పాటు, విశిష్ట సేవారత్న పురస్కారం లభించినట్లు మంగళవారం ఆమె విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎల్ సి ఈ ఎస్ కళా నిలయంవారి ఒంగోలులో జరిగినజాతీయ పురస్కార వేడుకలలో. బంగారు నంది పురస్కారంతోపాటు వి శిష్ట సేవ రత్నా పురస్కారం అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ . కొలకలూరి రవిబాబు. సెక్రెటరీ బుచ్చేశ్వర్ రావు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కే శృతి. నేషనల్ డైరెక్టర్ ఇండస్ట్రియల్ రిలేషన్స్ షేక్ సిద్ధాంబి సిడిపిఓ.. కళ్యాణి వర్మ.. ఒంగోలు పట్టణ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఒంగోలు పట్టణ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ప్రెసిడెంట. వి లక్ష్మి.ఒంగోలు భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్. వెంకటరమణ మరియుడాక్టర్ మద్దాలి మాధవరావు పాల్గొన్నారు అని తెలిపారు.

## అరెస్ట్ అక్రమం




పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : విజయవాడలో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు ఏఐటీయూసీ నాయకుల అరెస్టు అక్రమం అంటూ మంగళవారం మండల కేంద్రమైన పెద్దవడుగూరులో అంగన్వాడీలు ఏఐటీయూసీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు మరియు హెల్పర్లు మరియు అంగన్వాడీ టీచర్ల నాయకులు మాట్లాడుతూ తమ డిమాండ్ నెరవేర్చుకోవడానికి విజయవాడలో నిరసన తెలుపుతున్న తమ నాయకులను పోలీసుల అరెస్టు చేయడం అక్రమమని మేము ప్రభుత్వానికి మా సమస్యలు తెలుపుకోవడానికి కూడా అవకాశం లేదా అంటూ ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దస్తగిరి అంగన్వాడి కార్యకర్తల నాయకురాలు నాగరాణి. ఉమాదేవి. చంద్రకళ. సేకుంబి. శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేవమ్మ దేవత ఆలయ భూమి కబ్జా





బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో వెలిసిన దేవమ్మ దేవత ఆలయంకు ఇనామీ భూమి దాదాపు 1ఎకర 66సెంట్లు భూమి కలదని ఆగ్రామ ప్రజలు తెలిపారు. వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ ఆలయ అభివృద్ధి, పూజా కార్యక్రమం కొరకు గతంలో కొంత భూమి ఉండగా, ఆ గ్రామానికి చెందిన గ్రామ రెవిన్యూ విఆర్ ఏ అక్రమంగా ఆక్రమించుకున్నట్టు వారు తెలిపారు. అక్రమించుకోవడమే కాకుండా ఏకంగా రెవిన్యూ 1బి, అడంగాలను సైతం చేసుకోవడం గమనార్హం. అయితే అగ్రామస్తులు కోర్టు నందు పిటిషన్ అలాగే అనంతపురం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ వారి కార్యాలయంలో గ్రీవెన్స్ నందు నివేదిక, ఎండోమెంట్ అధికారులకు విన్నవించగా అన్ని చోట్ల కూడా ఆ భూమిని ఆలయంకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసినప్పటికి ఆ తలారీ తనకున్న రెవిన్యూ అధికారుల అండతో నిబంధనలను, కోర్టు తీర్పును దిక్కరించి తన స్వాదీనంలో ఉంచుకుని భూమిని సాగు చేసుకోవడం పై ఆ గ్రామ ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైన మండల తహసీల్దార్ స్పందించి కబ్జా కు గురైన భూమిని ఆలయంకు దక్కేలా చూడాలని ఆ గ్రామ ప్రజలు కోరుచున్నారు. మరో కథనంలో కబ్జా కు ఎలా గురైనది, ఆయనకు అండగా ఎవరు ఉన్నారో, మరింత సమగ్ర విచారణ తో మరో కథనంలో పత్రికలకు వివరాలు ఇస్తామని గ్రామస్తులు తెలిపారు. భూమి కబ్జాపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

### మహిళలకు రక్షణ కల్పించడంలో

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం

**మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి**

రాయదుర్గం, మేజర్ న్యూస్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడిచినా మహిళలకు తగిన రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి ఆరోపించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు, గృహ హింస, పనులు చేస్తున్న చోట అవమానాలు పెరుగుతుండడం అత్యంత ఆందోళనకరమన్నారు. మహిళలు సమాజంలో సగం భాగస్వామ్యులు అయినప్పటికీ నిర్ణయాత్మక స్థానాల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమన్నారు. మహిళా సాధికారతపై ప్రభుత్వాలు మాటలకే పరిమితం అయ్యాయని, అమలులో న్యాయం జరగడం లేదన్నారు. మహిళ భద్రత కోసం కఠిన



మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మావతి

చట్టాలు ఎన్ని ఉన్నా, అవి సమర్థవంతంగా అమలు కాకపోవడంతో నేరస్థులకు భయం లేకుండా పోయిందన్నారు. అలాగే మహిళలకు సమాన పనికి సమాన వేతనం, ఉపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్యం, సామాజిక భద్రత వంటి మౌళిక హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలపై జరిగే అణచివేతకు వ్యతిరేకంగా మహిళా సంఘాలు పోరాటాలకు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతి ప్రసాద్, రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షురాలు హసీనా, కోశాధికారి ఆయేషా, నాయకులు అనూష, రూప, మంజుల, వసంత కోమల, లక్ష్మి, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఉండబండ వీరభద్ర స్వామి ఆలయం మూసివేత



విడపనకల్, మేజర్ న్యూస్ : చంద్రగ్రహణం సందర్భంగా మంగళ వారం మండలంలోని పాల్తూరు ఉండబండ వీరభద్ర స్వామి ఆలయాన్ని మూసి వేశారు. దేవాలయం కార్యనిర్వహణ అధికారి కె విజయ్ కుమార్ మాట్లాడుతూ మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.47 గంటలకు చంద్రగ్రహణం ముగియనుండగా ఆరు గంటలకు ముందుగా ఆలయ తలుపులు మూసి వేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బుధవారం వేకువ జామునే ఆలయ తలుపులు తెరిచి సంప్రోక్షణ, ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహించిన అనంతరం భక్తులకు వీరభద్ర స్వామిని దర్శించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పురుషోత్తం, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో వంతెన.. రద్దయిన ఆర్టీసీ బస్సులు



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం దర్గా హోన్నూర్ మీదుగా తిరుగుతున్న ఆర్టీసీ బస్సులు గత నెల రోజులుగా సర్వీసులు రద్దు చేశారు. పాల్తూర్ వద్ద వంతెన పూర్తిగా శిథిల వ్యవస్థకు చేరుకోవడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియక ముందు జాగ్రత్తగా ఆర్టీసీ బస్సులను రద్దు చేశారు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు, వ్యాపారస్తులు దర్గా హోన్నూర్, గోవిందవాడ మీదుగా తిరుగుతున్న బస్సులు ఉరవకొండకు వెళ్లలేకపోవడంతో ప్రయాణికులు పడరాన్ని పాట్లు పడుతున్నారు. గత నెల రోజుల నుంచి దర్గా హోన్నూర్, గాజుల మల్లాపురం మీదుగా ఉరవకొండకు బస్సులు సర్వీసులు నడుస్తున్నాయి. ఇప్పటికైనా అధ్వానంగా ఉన్న వంతెనను మరమ్మత్తులు చేసి బస్ సర్వీసులు పోయే విధంగా చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# గోతుల మధ్య ప్రయాణం..

▸▸ మొదటి పేజీ తరువాయి

గుంతల మయమైన రోడ్డును ఇంతవరకు ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజల్లో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రోడ్లు ఇంత దారుణంగా ఉన్నా కనీసం అధికారులకు చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శిస్తున్నారు. భారీ లోడ్ తో వస్తున్న ఎదురుగా వస్తున్నప్పుడు వాహనాలు సైతం ఇరుకైన రోడ్డు వద్ద బోల్తా పడి డ్రైవర్లు సైతం ప్రాణాలు అరచేతులు పెట్టుకొని వాహనాలు నడుపుతున్నారు. బి పప్పురు సమీపంలో వంక వద్ద ఇరుకుగా ఉన్నందున ఎదురుగ వాహనం వస్తే అధిక లోడ్ లో వాహనాలు వంకలోకి జరుగుతున్నాయి. ఆర్ అండ్ బి అధికారులు ప్రాణాలు పోతే తప్ప పట్టించుకోరా అంటూ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నాయన పల్లి క్రాస్ నుండి ఏకపాదం పల్లి వరకు గల రోడ్డుపై గుంతలను పూడ్చి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారి వివరణ మరమ్మత్తులు మరియు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆయా పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందని వెల్లడించారు. టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని, విధివిధానాలు పూర్తయ్యగానే పనులు ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. రహదారుల పరిస్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### కుందుర్పి ఆలయాలను సందర్శించిన

# శృంగేరి బృందం



కుందుర్పి (మేజర్ న్యూస్) : మండల కేంద్రమైన కుందుర్పిలో దేవాలయాలను శృంగేరి బృందం సభ్యులు పరిశీలించారు.మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయం పక్కనే ఉన్న(చాకలి వారి దేవాలయం) పురాతన ఆలయాన్ని అభివృద్ధి చేయాలన్న అయ్యప్ప స్వామి ఆలయకమిటీ నిర్ణయం మేరకు అభివృద్ధిపనులు చేపట్టారు.?అందులో భాగంగా స్థానికులు శృంగేరి శారదా పీఠాన్ని ఆశ్రయించారు. వారి విన్నపం మేరకు శృంగేరిశారదాపీఠం తరపున సందీపశర్మ సోమవారం కుందుర్పికి వచ్చి ఆలయాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ఆలయ ధర్మకర్త సత్యనారాయణశాస్త్రి, అయ్యప్పస్వామి ఆలయకమిటీ సభ్యులు, గ్రామప్రజలు,ఎస్ కె గంగాధర, గొల్లపల్లిప్రసాద్, చారిత్రపట్ల అవగాహన కలిగిన మనోజ్ మెదలైనవారు సందీపశర్మకు అవసరమైన అన్నివివరాలు రిపోర్టు రూపంలో అందించారు. శృంగేరి శారదాపీఠం నుండి ఆలయ అభివృద్ధికి అవసరమైన అన్ని మార్గదర్శకాలు అందిస్తామని.ఎంతో విలువైన చారిత్రకసంపద కలిగిన కుందుర్పిగ్రామానికి శృంగేరి శారదాపీఠం సహకారం ఉంటుందని సందీప్ శర్మ తెలిజేశారు. ఈవిధంగా శృంగేరి జగద్గురువులు కుందుర్పి గ్రామాన్ని అనుగ్రహించారు. ఈకార్యక్రమంలో అనేక మంది గ్రామప్రజలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు

### ఆర్డీటీ ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలని

## 'ప్రజాబలం సంఘం' ఆధ్వర్యంలో భారీ రథయాత్ర




బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఆర్డీటీ సంస్థ ఎఫ్సిఆర్ఏ లైసెన్స్‌ను వెంటనే రెన్యువల్ చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాబలం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రామప్ప నాయక్ చేపట్టిన రథయాత్ర మరియు సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. ఈ కార్యక్రమంలో రామప్ప నాయక్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ పురుడు పోసుకున్న పుణ్యభూమి బ్రాహ్మణపల్లి తాండ గ్రామం నుండి ప్రారంభమైన ఈ రథయాత్ర, ప్రస్తుతం నియోజకవర్గంలోని పల్లె పల్లెకు చేరుకుంటోందని, కొన్ని దశాబ్దాలుగా అనంతపురం జిల్లా అభివృద్ధిలో పేదల అభ్యున్నతిలో ఆర్డీటీ పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు. ప్రతి గ్రామంలోనూ ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాల సేకరణలో పాల్గొంటున్నారని, ఈ నెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ ఎత్తున సంతకాల సేకరణ అర్జీలను సమర్పించే కార్యక్రమం ఉంటుందని, ఆర్డీటీ సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, 8వ తేదీ అనంతపురం కలెక్టర్ కార్యాలయానికి ప్రజలు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో తరలిరావాలని రామప్ప నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాబలం సంఘం రాష్ట్ర కన్వీనర్ బంధం రమేష్, జిల్లా మహిళా కన్వీనర్ మైమున ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ అనిఫ్ గ్రామంలో ఉన్న పెద్దలు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ కానుకగా బంజారాలకు మిక్సీలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అమిలినేని

### నియోజకవర్గంలోని అన్ని తాండాలకు స్వంత నిధులతో అందజేత



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : బంజారాలు అత్యంత ప్రత్యేకంగా, ప్రతిష్టాత్మకంగా జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తాండాలలో నివసిస్తున్న ప్రతి ఇంటికి పండుగ మరింత సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో కానుకగ తన స్వంత నిధులలు 21,30,000 లక్షల రూపాయలతో 710 మిక్సీలను పంపిణీ చేశారు.మంగళవారం నియోజకవర్గంలోని కళ్యాణదుర్గం మండలంలోని ఎగువ తాండా, దిగువతాండా, లక్ష్మీపురంతాండా గ్రామాలలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సోదరుడు అమిలినేని ఎర్రిస్వామి , సర్పంచులు రామ్మోహన్, లాల్ కృష్ణ, మార్కెట్ యార్డు డైరెక్టర్ ధను నాయక్, క్లస్టర్ ఇంచార్జ్ లు ఉమేష్, భోగేష్, వాలేనాయక్ లతో కలసి మిక్సీలను పంపిణీ చేయగా, కంబదూరు మండలం చెవిటి వంక తాండాలో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ మండల కన్వీనర్ శివన్న, సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు, నాగరాజు, స్థానిక నాయకులతో కలసి కానుకలను అందజేయగా, కుందుర్పి మండలం ఎస్ మల్లాపురం గ్రామంలో నాగభూషణ చౌదరి, రాజేష్, మండల కన్వీనర్ ధనుంజయ, రాఘవేంద్ర బాబు, స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేయగా, బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి వంకతాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, ఇరిగేషన్ డైరెక్టర్ బాల లోకేష్, మండల కన్వీనర్ శ్రీరాములు, మాజీ సర్పంచులు తిమ్మప్ప చౌదరి, రామకృష్ణ నాయక్, గ్రామ కన్వీనర్ మధుసూదన్, రవీంద్ర నాయక్ తదితరులతో కలసి పంపిణీ చేయగా, శెట్టూరు మండలం మాకోడికి తాండాలో వరుణ్, ధర్మేంద్ర, సాయి, లోకనాథ్, బాల లోకేష్, కన్వీనర్ టీఆర్ తిప్పేస్వామి, గురుప్రసాద్, రామరాజు, ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ మురళి, షేక్యానాయక్ తదితరులతో కలసి మిక్సీలను అందజేశారు.

## పెన్నహోబిలం ఆలయం మూసివేత



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లాలోని ప్రసిద్ధ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని చంద్రగ్రహణం కారణంగా మంగళ వారం మూసివేశారు. దేవాలయ కార్యనిర్వాహణ అధికారి సివిఎన్ తిరుమలరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రారంభమై సాయంత్రం 6.47 గంటలకు చంద్రగ్రహణం ముగియనుండగా ఆరు గంటలకు ముందుగా ఆలయ తలుపులు మూసివేయడం ఆలవాయితీగా తెలిపారు. గ్రహణం వీడిన అనంతరం 4వ తేదీ బుధవారం వేకువజామునే ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనానికి అనుమతి ఇస్తామని అర్చకులు మయూరం బాలాజీ చార్యులు తెలిపారు.

## విద్యుత్ బస్సుల పేరుతో..

### ఆర్టీసి దశలవారిగా ప్రైవేటీకరణ చేస్తే పోరుబాట పడతాం

### ఏపి పిటిడి (ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ నేతలు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : విద్యుత్ బస్సుల పేరుతో ఏపీఎస్ ఆర్టీసీని ప్రైవేటు సంస్థలకు దశలవారిగా అప్పగించే చర్యలను ప్రభుత్వం విరమించుకోక పోతే రాష్ట్రవ్యాప్తంగా అందరిని కలుపుకొని పోరుబాట పడతామని ఆర్టీసి ఇ. యు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జి.వి.నరసయ్య, ఇ.యు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, డిప్యూటీ. సి.యం.ఇ రమేష్, అనంతపురం డిపో మేనేజర్ శ్రీకాంత్, ఇ.యు రాష్ట్ర కార్యదర్శి సి. నబీ రసూల్, కడప జోన్ ఇ.యు జోనల్ అధ్యక్షులు పి.యస్. ఖాన్, జోనల్ కార్యదర్శి యన్. రాజశేఖర్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక వి.కె.భవన్లో ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ అనంతపురం జిల్లా 2 వ నిర్మాణ సభ ఆర్.వి.భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జోనల్ నాయకులు డి.ఓబులరత్నం, ఆర్.వి.యన్.రెడ్డి, లోకేష్ కుమార్, జిల్లా నాయకులు కె.ఏ.యన్.రెడ్డి, పి.యస్.ఏ.ఖాన్, కె. కల్లప్ప, బి.యస్.రావు, యం. ఎల్.నరసయ్య, జె.రఘువీర్లతో పాటు 7 డిపోల అధ్యక్ష, కార్యదర్శులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ట్రెజరర్లు, సి.సి.యస్ డెలిగేట్లు, గ్యారేజ్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటుగా 400 మంది ఎంప్లాయీస్ యూనియన్ కార్యకర్తలు, మహిళలు, గ్యారేజీ సిబ్బంది పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఏర్పాటు.. :** జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా యం. రామాంజనేయులును రాష్ట్ర కమిటీలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఇ.యు అనంతపురం జిల్లా నూతన జిల్లా కమిటిలో జిల్లా అధ్యక్షులుగా ఆర్.వి. భాస్కర్ రెడ్డి, ఏ.డి.సి, కళ్యాణదుర్గం డిపో, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా యం.యస్.రాజు, డ్రైవర్, అనంతపురం డిపో, జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా పి.యస్.ఏ.ఖాన్ కండక్టర్ (ఎటిపి డిపో), జిల్లా కార్యదర్శిగా కె. కొండయ్య కండక్టర్ (ఎటిపి డిపో) 5) పబ్లిసిటీ సెక్రటరిగా కె.కల్లప్ప (ఎటిపి డిపో), కోశాధికారిగా పి.శ్రీనివాసరావు కండక్టర్ (ఎటిపి, డిపో) వీరితో పాటు మరో 20 మంది కార్యవర్గ సభ్యులతో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## నిధుల మంజూరుపై కృతజ్ఞతలు



డి. హీరేహళ్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని హీరేహళ్ ఉన్నత పాఠశాల నుండి, సచివాలయం వరకు డివైడర్ తో కూడిన డబుల్ రోడ్డు, ఎలక్ట్రికల్ లైటింగ్ తో నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు, రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకుకు రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి యూనియన్ నాయకుల అక్రమ అరెస్టుపై నిరసన

### వారిని వెంటనే విడుదల చేయాలి

### మా న్యాయమైన కోరికలు తీర్చండి - అంగన్వాడి కార్యకర్తలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలో ఎన్టీఆర్ సర్కిల్ నందు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె సత్యవతి ఆధ్వర్యంలో సెక్టర్ లీడర్స్ ఎం మారుతమ్మ ఎం చంద్రకళ హెచ్ అరుణ జ్యోతి ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ విజయవాడకు వెళ్ళిన అంగన్వాడి యూనియన్ నాయకులను అక్రమంగా ఆరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని, మా న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం తీర్చాలని మా న్యాయమైన కోరికలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని, గ్రాడ్యుటి అమలు చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని పైన తెలిపిన న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు డుమ్మా...

▸▸ మొదటి పేజీ తరువాయి

### ఉద్యోగుల్లో పెరుగుతున్న అసంతృప్తి..

అనంతపురం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న ఒక డివిజనల్ ఇంజనీర్ విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని ఆరోపణలు వెలువడు తున్నాయి. సంబంధిత ఇంజనీర్ తరచుగా కార్యాలయానికి గైర్హాజరు అవుతున్నప్పటికీ, ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కార్యాలయ పనులు ఆలస్యమవుతూ ప్రజలకు అందించాల్సిన సేవలు ప్రభావితమవు తున్నాయని సిబ్బంది పేర్కొన్నారు. ముఖ్యంగా అభివృద్ధి పనులు, బిల్లుల ఆమోదాలు, సాంకేతిక అనుమతులు నిలిచిపోతు న్నాయని సమాచారం. విధులకు క్రమం తప్పకుండా హాజరు కావాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారిపై తక్షణమే విచారణ చేపట్టి, అవసరమైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు స్పందించి, పరిస్థితిని సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని తోటి ఉద్యోగులు కోరుతున్నారు.

### ఛాంబర్ లేదు.. నేనేం చేయాలి.. డివిజనల్ ఇంజనీర్ వివరణ..

డివిజనల్ ఇంజనీర్ విధులకు డుమ్మా కొడుతున్నారన్న వస్తున్న ఆరోపణలపై వివరణ కోరగా.. తనకంటూ ప్రత్యేకంగా చాంబర్ లేదని, సీటు కూడా కేటాయించలేదు. ఇంజనీర్ సెక్షన్లోకి వెళ్లిన నాతో ఉద్యోగం చేయించు కోకపోతే నేనేం చేయాలని డివిజనల్ ఇంజనీర్ వివరణ ఇచ్చారు.

## పేకాట రాయుళ్ళు అరెస్ట్

**చిలమత్తూరు మేజర్ న్యూస్:** - శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరు ఎస్సీ కాలనీ ఎయిర్టెల్ టవర్ వద్ద పేకాట ఆడుతున్న ఐదు మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి 10250 నగదు స్వాధీనం చేసుకున్ని కేసు నమోదు చేసినట్లు ఎస్సై మునీర్ అహ్మద్ తెలిపారు.







## కన్నుల పండువగా కదిరి పౌర్ణమి వేడుకలు

### ప్రత్యేక అలంకరణలో నరసింహస్వామి

### భక్తులతో కిటకిటలాడిన కదిరిదేవరపల్లి

కంబదూర్ (మేజర్ న్యూస్) : మండల పరిధిలోని కదిరిదేవరపల్లి గ్రామంలో కదిరిపున్నం వేడుకలు మంగళవారం అంగరంగ వైభవంగా జరిగాయి.. మండల పరిధిలోని కదిరిదేవరపల్లి నరసింహస్వామి ఆలయంలో ప్రతిసంవత్సరం ఆనవాయితీగా జరిగే కదిరిపున్నమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీలక్ష్మీనరసింహ స్వామి కళ్యాణాశీ కన్నుల పండుగ నిర్వహించారు. మంగళవారం గణపతిపూజ, కుంకుమార్చన కార్యక్రమాల తో ప్రారంభమైన వేడుకలలో ధసంగం నిర్వహించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అత్యంత వైభవంగా జరిగే పుంజు కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.పెళ్లిళ్లు కానివారికి,సంతాన కలగానివారికి పుంజుపూజ కార్యక్రమంలో పాల్గొశిటే కచ్చితంగా వారి కోరిక పలిస్తుందని గట్టి నమ్మకం. ఈ సందర్భంగా గ్రామప్రధాన వీధులతో పాటు ఆలయాన్ని రంగురంగుల పూలతో పాటు మిరుమిట్లు గొలిపే విద్యుత్ కాంతులతో అలంకరించారు తీరుణాలను తలపించే ఈ పౌర్ణమివేడుకల్లో వందలాది మంది భక్తులు పాల్గొని స్వామివారికి పండ్లు, పలహారాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించి వారు మొక్కుబడులు తీర్చుకున్నారు.

## పప్పుశనగ కొనుగోలుకు ఏర్పాట్లు

▸▸ మొదటి పేజీ తరువాయి

మండలంలో 23,604 ఎకరాల విస్తీర్ణంలో రైతులు పప్పుసేనగ సాగు చేశారన్నారు. ఎకరానికి 8 క్వింటాళ్ల దిగుబడి రావచ్చని అధికారులు అంచనా వేశారన్నారు. ఇప్పటి వరకు 89 మంది రైతులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. బహిరంగ మార్కెట్లో గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తోందన్నారు. ఒక్కో రైతు నుండి గరిష్టంగా 40 క్వింటాళ్లు చొప్పున కొనుగోలు చేస్తారని సూచించారు. ప్రైవేట్ వ్యాపారులు, దళారీలకు పంట ఉత్పత్తులు విక్రయించి మోసపోకుండా రైతులు జాగ్రత్త వహించాలన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు.

# ఏప్రిల్ 25న పాలీసెట్ ప్రవేశ పరీక్ష

## ఏప్రిల్ 4వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్ 2026 షెడ్యూల్ ను రాష్ట్ర సాంకేతిక విద్య, శిక్షణ మండలి విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ కె అష్రాఫ్ అలీ తెలిపారు. ప్రవేశాలకు సంబంధించి వివరాలను ప్రిన్సిపల్ కె అస్రాఫ్ అలీ మంగళవారం విలేకరులకు వెల్లడించారు. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ మొదలై ఏప్రిల్ 4వ తేదీన ముగుస్తుందన్నారు. ఏప్రిల్ 25వ తేదీ పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని గుర్తు చేశారు. దరఖాస్తు చేసుకునేవారు కళాశాల ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ సెంటర్ ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆన్లైన్, మీసేవ కేంద్రాల్లో, ఇంటర్నెట్ కేంద్రాల్లో దరఖాస్తు నింపి రూ.400లు ఓసి, బిసి విద్యార్థులు రూ.100లు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రుసుము చెల్లించాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ కె అస్రాఫ్ అలీ తెలిపారు.

# ఘనంగా ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఎస్ఎస్బీఎన్ డిగ్రీ కళాశాలలో ఐడియాస్ సంస్థ రామచంద్రారెడ్డి, కళాశాల అధ్యాపకులు డాక్టర్ నగరూరు రసూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు పాల్గొని ప్రకృతిని కాపాడుదాం వన్యప్రాణులను రక్షిద్దాం అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత మాట్లాడు తూ.. వన్యప్రాణులు అడవులు మన జీవనానికి అత్యంత అవసరం అన్నారు. ప్రస్తుత అడవులు నాశనం అక్రమ వేట కాలుష్యం కారణంగా జంతు జాతులు అంతరించిపోతున్నాయన్నారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ నగరూరు రసూల్ మాట్లాడుతూ.. పర్యావరణ సమతుల్యత అడవులు లేకుండా జీవితం లేదన్నారు. ప్రతి చెట్టు ఒక జీవితం అడవిని నాశనం చేస్తే మనమే నాశనం అవుతామన్నారు. వేట కాదు సంరక్షణ కావాలని అక్రమ వేటకు చెక్కు పెట్టాల న్నారు. జంతువుల రక్తంతో సంపద వద్దన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు డా.మాధవి డా. శారద వి. ఫిరోజా అధ్యాపకేతరులు లోకేష్, మనోహర్, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు భువన్ కుమార్ జాన్ చిన్నారెడ్డి సౌమ్య రాజేష్ దివ్య రష్మిక, గురు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేశారు.

# విద్యుదాఘాతంతో కిరాణా అంగడి దగ్ధం



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామంలో విద్యుత్ షార్ట్షర్క్యూట్ వలన కిరాణా దుకాణం మంగళవారం పూర్తిగా దగ్ధమైంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అరుణ కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తోంది. మంగళవారం మద్యాహ్న సమయంలో తన పిల్లలతో దుకాణంలో వున్న సమయంలో విద్యుత్ మీటర్ వద్ద షార్ట్ షర్క్యూట్ అయ్యి దుకాణమంతా మంటలు వ్యాపించాయన్నారు. దుకాణంలో నాలుగు లక్షల విలువ చేసే కిరాణా సామాగ్రి, చీరలు మంటల్లో పూర్తిగా కాలిపోయాయన్నారు. ఈ ప్రమాదం నుండి చిన్న పిల్లలు తృటిలో తప్పించుకోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని మా కుటుంబంలో కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. దీనివల్లనే కుటుంబ పోషణ సాగించే వారమని ఈ అగ్ని ప్రమాదం వలన తమ కుటుంబం బజారున పడిందని ఆమె ఆవేద వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని దుకాణ యజమాని అరుణ కోరారు.

## వంశోద్ధారకుడు వస్తాడనుకుంటే..

# పురిటిలోనే చంపేశారు..

- వైద్యుల నిర్లక్ష్యంతో పురిటిలోనే చిన్నారి మృతి
- కుటుంబ సభ్యుల నిరసన
- సిజేరియన్ చేయమంటే సాధారణ కాన్పు చేస్తామని వైద్యుల నిర్లక్ష్యం






**చిన్నారి మృతి తర్వాత డొంక తిరుగుడు మాటలతో తప్పించుకునే ప్రయత్నం**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రతినెల బుక్కరాయసముద్రంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో చికిత్సలు పరీక్షలు చేయించుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బంది లేదని వారి సూచన మేరకు పది నెలల పది రోజులు పూర్తవ్వడంతో ప్రసవం కోసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో చేరారు. దీంతో మూడు రోజులు గడిచిన ఎలాంటి నొప్పులకు సంబంధించిన ఆనవాళ్లు లేకపోవడంతో దామోదర్ తన భార్య లక్ష్మీదేవికి సిజేరియన్ ద్వారా ప్రసవం చెయ్యమని అక్కడి వైద్యులకు కాళ్ళ వేళ్ళబడి బతిమాలాడాడు. దీంతో ఈనెల 1వ తేదీన సిజేరియన్ కు అన్నీ సిద్ధం చేశారు. సిజేరియన్ కు సంబంధించి రక్తం అవసరం ఉంటుందని దానికి కూడా ఏర్పాటు చేసుకున్నాడు. అప్పుడే శని దాపురించినట్లు అక్కడి ఒక వైద్యులు సిజేరియన్ వద్దు నార్మల్ చేస్తామని హుకుం జారీ చేశారు. దీంతో రెండవ తేదీ మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి ఒంటి గట వరకు లేబర్ రూమ్ లో ఉంచారు. తరువాత రెండు గంటల సమయంలో ఆమె పరిస్థితి విషమించిందని చిన్నారి పురిటిలోనే చనిపోయాడని తమ చేతికి మృతి చెందిన చిన్నారి మృతదేహాన్ని అప్పగించారని కన్నీరు పర్యంతమయ్యాడు. వైద్యులను ప్రశ్నిస్తే ఆమెకు నాలుగవ కాన్పు అని, బిడ్డ ప్రసవం కాకముందే మృతి చెందాడని, గర్భసంచి పూర్తి పలుచగా ఉందని సంబంధంలేని మాటలు చెబుతున్నారని బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. గత ఐదు రోజులు నుంచి పర్యవేక్షణలో ఉన్న సమయంలో ఈ మాటలు ఎందుకు చెప్పలేదని వారిని ప్రశ్నించాడు. కనీసం సమాధానం కూడా చెప్పలేని దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో వైద్యుల బృందం ఉందని ఇలాంటి ఆసుపత్రిలో ప్రసవాలు చేయలేని పరిస్థితి నెలకొని ఉంటే చోద్యం చూస్తున్నారా అంటూ ప్రశ్నించాడు. తనకు న్యాయం చేయాలని వేలకు వేలు ఖర్చు పెట్టుకుని ఎంతో జాగ్రత్తగా తన భార్యను చూసుకున్నానని అయితే చివరి క్షణంలో ఇలా పురిటి బిడ్డ మృతదేహం చేతికి అందించారని కన్నీటి పర్యంతమయ్యాడు. అంతేకాకుండా తన భార్య పరిస్థితి కూడా చాలా విషమంగా ఉందని ప్రస్తుతం అత్యవసర వైద్య విభాగంలో చికిత్సలు చేయించుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఉన్నత వైద్యాధికారులు లేకుండా కేవలం కిందిస్థాయి సిబ్బంది వైద్య పరీక్షలను చేయడం ప్రసవాలు చేయడం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆనవాయితీగా మారింది అంటూ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాడు. పర్యవేక్షించాల్సిన అధికారులు లేకపోవడం ఇష్టానుసారమైన వ్యవహారంతో మహిళలను ప్రసవానికి వచ్చిన వారిని సూటిపోటి మాటలతో తిట్టడం వీరికి అలవాటుగా మారింది అంటూ తీవ్ర ఆగ్రహాలని వ్యక్తం చేశాడు. దీనికి సంబంధించి వైద్యాధికారులు తమ తప్పిదం ఏమీ లేదంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రసవానికి ముందు అన్ని సవ్యంగా ఉన్నాయని చెప్పిన వైద్యాధికారులు మృతి చెందిన తరువాత అనేక వంకలు చెబుతున్నారని దీనికి ఎవరు కారణమంటూ ప్రశ్నించారు.



**నాలుగవ కాన్పులో వంశానికి వంశోద్ధారకుడు వస్తాడనుకుంటే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ విభాగానికి సంబంధించిన వైద్యులు పురిటిలోనే అప్పుడే పుట్టిన చిన్నారిని చంపేశారని నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో నగర శివారులోని బుక్కరాయసముద్రం మండలం బిజెపి కాలనీకి చెందిన దామోదర్ తోపాటు అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనతో ఆందోళనను వ్యక్తం చేశారు. దామోదర్ తన భార్య లక్ష్మీదేవి ప్రసవం కోసం గత నెల 27వ తేదీన నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స కోసం చేరారు.**



## ఆసుపత్రిలో బైఠాయించి నిరసన

నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద మంగళవారం ఉదయం బుకర సముద్రం మండలంలోని బిజెపి కాలనీకి చెందిన దామోదర్ తన కుటుంబ సభ్యులతో కలిసి నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశాడు. మృతి చెందిన చిన్నారి మృతదేహంతో సూపర్ఇంటెండెంట్ కార్యాలయం వద్ద కూడా నిరసనను తెలిపాడు. కానీ వారు ఎలాంటి సమాధానం చెప్పకుండా గంటల తరబడి అతనిని నిరీక్షించేందుకు వదిలేశారు. ఆసుపత్రి ప్రాంగణంలో జరుగుతున్న దౌర్భాగ్యమైన వ్యవహారంతో ఇలాంటి మృత్యు ఘోరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని తీవ్ర ఆందోళనను వ్యక్తం చేశారు. తమ బిడ్డను తమకు తెచ్చివ్వండి అంటూ వారు కన్నీటి పర్యంతమవుతుంటే అక్కడ ఉన్న వారి ఓదార్పు కూడా వారికి ఏమాత్రం సహాయం చేయలేకపోయింది. ప్రస్తుతం అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతున్న లక్ష్మీదేవికి విషయం తెలియదని ఆమె మరింతగా తల్లడిల్లుతుందని వారు కన్నీటి పర్యంతమయ్యారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు.

# కన్నుల పండువగా కుందుర్పమ్మ గిరిప్రదక్షిణ



**భక్తిశ్రద్ధలతో అనేజమంది భక్తులు.**



కుందుర్పి(మేజర్ న్యూస్) మండల కేంద్రమైన కుందుర్పి లో ప్రతిపౌర్ణమికి జరిగే గిరిప్రదక్షిణ కార్యక్రమం పౌర్ణమి రోజు మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. గత మూడునెలల క్రితం ప్రారంభమైన కుందుర్పమ్మ గిరిప్రదక్షిణ కార్యక్రమంలో నెల,నెల భక్తుల సంఖ్య పెరుగుతుంది.నాలుగవ పౌర్ణమి సందర్భంగా ప్రారంభమైన గిరిప్రదర్శనలో గ్రామదేవత కుందుర్పమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆంజనేయస్వామి ఆలయం, రామాలయం,శివాలయం వెంకటేశ్వర, బొమ్మలయుడి ఆలయల మీదుగా నరసింహ స్వామి,వీరభద్రస్వామి ఆలయంతో పాటుప్రదక్షణ పూర్తిచేసుకుని కుందురపమ్మ ఆలయాన్ని చేరుకున్నారు.ఈసందర్భంగా ప్రత్యేక పూజలుతో పాటు ప్రజలకు తీర్థప్రసాదాలు, ఉచిత అన్నదానాన్ని అందచేశారు.



## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం



**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద మానవహారంగా ఏర్పడి తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఉషారాణి మాట్లాడుతూ, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను చెల్లించాలంటూ ప్రభుత్వాన్ని విన్నవించారు. అంగన్వాడి కార్యకర్తలకు కనీస వేతనంగా 26 వేల రూపాయలను ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా తమను గుర్తించి, సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. విజయవాడలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ధర్నా చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను ఆయాలను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం అన్నారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి న్యాయమైన తమ డిమాండ్లను వెంటనే ప్రభుత్వం పరిష్కరించి తమకు న్యాయం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యదర్శి ఉషారాణి, అరిపా, ఇందిరమ్మ,కళావతి, శాంతమ్మ, సరోజమ్మ, మంజుల, ఉమాదేవి, సుజాత, నాగలక్ష్మి, విజయలక్ష్మి, ప్రాజెక్ట్ వర్కర్లు హెల్పర్లు, మినీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయ తలుపులు మూసివేత



**కదిరి, మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీమద్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ తలుపులను చంద్రగ్రహణం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటల నుండి రాత్రి 7:30 గంటల వరకు వేయడం జరిగింది. ఉదయం స్వామివారికి నిత్య కైంకర్యాలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించిన అనంతరం స్వామివారి గర్భగుడి, తూర్పు రాజగోపురం తలుపులను మూసివేయడం జరిగింది. రాత్రి 7:30 గంటలు తర్వాత స్వామివారి ఆలయ తలుపులు తెరిచి సంప్రోక్షణ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించి యధా విధిగా స్వామివారి దర్శనం భక్తులకు కల్పించడం జరిగింది. మంగళవారం రాత్రి తొమ్మిది గంటలకు పైగా స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా హనుమంత వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.

## బ్రహ్మారథోత్సవ చక్రాలకు మరమ్మతులు



**కదిరి అర్బన్, మేజర్ న్యూస్:** కదిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం ఈనెల 10వ తేదీన నిర్వహించనున్నారు. తిరుమాడ వీధుల్లో బ్రహ్మ రథోత్సవం సాఫీగా వెళ్లేందుకు రథ చక్రాలకు మంగళవారం ఆలయ అధికారుల ఆధ్వర్యంలో మరమ్మతులు చేపట్టారు. గత సంవత్సరం రథోత్సవం కార్యక్రమంలో చక్రాలకు తేడ్లు వేసే సమయంలో మరమ్మతులకు నోచుకోవడం జరిగింది. ఈ సంవత్సరం రథం సాఫీగా వెళ్లేందుకు చక్రాలకు మరమ్మతులు చేపట్టడం జరిగింది.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవ వేడుకలు



మడకశిర, మేజర్ న్యూస్: నియోజకవర్గ పరిధిలోని రోళ్ళ మండల కేంద్రంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్సీపి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నీలకంఠాపురం తిప్పేస్వామి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారు అర్చకులచే స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించి మొక్కుబడులను తీర్చుకున్నారు.

# గిరిజన తండాలలో కాముని పున్నమి వేడుకలు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు వారి జీవన విధానంలో అత్యంత పవిత్రమైన విశిష్టమైన కామ్ని పున్నమి (హో లీ) పండుగ ను మండల వ్యాప్తంగా గల అన్ని గిరిజన తాండలలో గిరిజనులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కామిని పున్నమి పండుగను గిరిజనులు తమ వారసత్వ సంపదగా భావించి గిరిజన సాంప్రదాయాల మేరకు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు జంతువులు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పండుగ సందర్భంగా స్థానికులతో పాటు దూర ప్రాంతాల్లో ఉన్న వారు స్వగ్రామాలకు పెద్ద ఎత్తున తరలివచ్చి గ్రామమంతా ఐక్యంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది. ధనిక పేద తేడా లేకుండా అందరూ సుఖ సంతోషాలతో ఈ పండుగను నిర్వహించాలన్న ఆలోచనతో గ్రామమంతా చందాలు వేసుకుని పండగకు అవసరమైన నిత్యవసరాలను, పొట్టేలను కొనుగోలు చేసి వాటిని గ్రామమంతా పంచుకోవడం ఆనవాయితీ. గతంలో గిరిజన మహిళలు బృందాలుగా ఏర్పడి తమ సంస్కృతి, సంప్రదాయాల వేషధారణలతో నృత్యాలు చేస్తూ భక్తి పాటల మధ్య చందాలు వసూలు చేసేవారు. ప్రస్తుతం ఈ ఆనవాయితీ కనుమరుగయ్యింది. హోలీ సందర్భంగా రెండు రోజుల పాటు తమ కుల దేవతలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆటపాటలతో సంబరంగా ఈ పండుగను నిర్వహించుకోవడం జరుగుతుంది. గ్రామ దేవతలకు జంతు బలులు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం.. గిరిజనుల తాండాలు ఐక్యంగా సుఖశాంతులతో పాడిపంటలతో వెల్లి విరియాలని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. మండల పరిధిలోని సుమారు 11 గిరిజన తండాలలో ఈ వేడుకలు రెండు రోజులుగా ఘనంగా నిర్వహించారు. కుల పెద్దల ఆదేశాలు తమ ఆచారాలు సంస్కృతి సంప్రదాయాలు కొనసాగిస్తూ భావి తరాల వారికి అందించాలన్న ఆలోచనతో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు గిరిజన పెద్దలు తెలిపారు.

## ఇంటి పన్ను వసూళ్లలో పాల్గొన్న ఎంపీడీవో



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:-** మండలంలోని కటారుపల్లి, జురు కువారిపల్లి, ద్వారనాల, నలసానివారిపల్లి, గాండ్లపెంట మండల కేంద్రం నందు ఇంటి పన్నువసూళ్ల కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీఓ సునితమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ మండల పరిధిలో14 గ్రామ పంచాయతీల నందు 7550 అస్సెస్మెంట్లు కు ఇంటి పన్నులు రూ.16.41లక్షలు రావాల్సి ఉండగా, అందులో ఇప్పటివరకు రూ. 12.06 లక్షలు జమ కావడం జరిగిందని,ఇంకా రూ.4.35 లక్షల రూపాయలు వసూలుకావాల్సి ఉన్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో పన్నువసూళ్లకై ప్రత్యేక కార్యక్రమం ద్వారా ఈనెల 31వ తేదీ లోగా పూర్తి చేస్తామని సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో డిడిఓ వెంకటరత్నం, గాండ్లపెంట సర్పంచ్ రహమతుల్లా, పంచాయతీ కార్య దర్శులు శివమూర్తి, హరనాథ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులపై అంగన్వాడి కార్యకర్తలు నిరసన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజయవాడలో శాంతియుతంగా రిలే దీక్షలు చేస్తున్న అంగన్వాడి కార్యకర్తలను అర్ధరాత్రి సమయంలో అక్రమ అరెస్టులు చేయడం పై మంగళవారం ఓడిసి అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ నాయకురాలు మణిమాల, కిష్టమ్మ ఖండించారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కూడలిలో మానవ హారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు వేతనాలు పెంచాలని , పిఎఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత మరణించిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాంతియుతంగా రిలే దీక్షలు చేస్తుంటే అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ కుళ్లాయప్ప, మండలాల అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు: శంకర్

### అవయవ దానానికి ముందుకు వచ్చిన భార్యాభర్తలు...



**రామగిరి మేజర్ న్యూస్:** వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు అని రామగిరి ప్రాంతానికి చెందిన వికలాంగుడు శంకర్ తాజాగా ఆయన తీసుకున్న నిర్ణయం నిజంగా అభినందనీయం. బెస్త శంకర్ నిజానికి ఒక వికలాంగుడు. ఒక చెయ్యి లేదు. వృత్తిరీత్యా ఫోటో స్టూడియో ను నడుపుతున్నాడు. తనకున్న శారీరక లోపాలను వెనక్కి నెట్టి, మరణానంతరం భార్య భర్తలు ఇద్దరు తమ అవయవాలను ఇతరులకు ప్రాణదానం చేయాలని ఆయన ముందుకు రావడం సమాజానికి ఒక గొప్ప సందేశం. సాటి మనుషుల పట్ల ఆయనకున్న ప్రేమ ఈ నిర్ణయంలో కనిపిస్తుంది.?గ్రామీణ ప్రాంతాల్లో అవయవ దానంపై ఇంకా చాలా అపోహలు ఉన్నాయి. శంకర్ వంటి వారు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం వల్ల సామాన్యుల్లో చైతన్యం వస్తుంది. ఒక వికలాంగుడై ఉండి కూడా లోకానికి మేలు చేయాలనుకోవడం ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంది.?. కళ్ళు, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, క్లోమం, పెద్ద పేగు, చిన్నపేగులు,దానం చేయడం జరిగింది. ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత సగటున ఆరేడుగురికి జీవితం ఇవ్వొచ్చు అని తమ మరణం తరువాత తమ అవయవాలు ఒక్కరికైనా ఉపయోగపడితే చాలు తెలియజేశారు. అవయవదానం చేయదలచుకున్నవారు జాతీయ స్థాయిలో నేషనల్ ఆర్గన్ అండ్ టిష్యూ ట్రాన్స్ ప్లాంట్ అసోసియేషన్ ప్రాంతీయ స్థాయిలో జీవనదాన్ కార్యక్రమంలో తమ పేర్లను నమోదు చేసుకోన్నమని తెలియజేశారు. ఈ సాహసోపేతమైన మరియు గొప్ప నిర్ణయాన్ని మనమందరం గౌరవించాల్సిందే.

# ఓబులేసుని గుట్టపై వైభవంగా పున్నమి పూజలు



**తాడిమర్రి మేజర్ న్యూస్ -** మండల పరిధిలోని ఓబులేసుని గుట్ట పై వెలసిన శ్రీ అహోబిల ఓబులేసుని దేవస్థానం లో పున్నమి పూజ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. పున్నమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం నుంచే దేవాలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక ఆర్చనలు, అలంకార సేవలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ కార్యక్రమాలు భక్తులను ఆధ్యాత్మిక భావంలో ముంచెత్తాయి. అనంతరం దాసంగం కార్యక్రమం నిర్వహించగా, ఆలయ ప్రాంగణం భక్తుల హర్షధ్వనులతో మార్మోగింది. దాసంగం కార్యక్రమంలో భాగంగా 13 మంది చిన్నారులకు అన్నదానం నిర్వహించడం విశేషం. చిన్నపిల్లలకు సత్కారం చేసి ప్రసాద వితరణ చేశారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన సేవ అందించారు. భక్తులు స్వామివారి కృపతో అన్నప్రసాదం స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. పున్నమి పూజ సందర్భంగా దేవాలయాన్ని పూలమాలలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రాత్రివేళల్లో ఆలయం వెలుగుల కాంతులతో కనువిందు చేసింది. పరిసర గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కొందరు భక్తులు ప్రత్యేక మొక్కులు తీర్చుకుని హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గుడి అర్చకుడు నారాయణస్వామి సతీమణి నాగేంద్రమ్మ సేవలందించి కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు సమిష్టిగా సహకరించి పూజా కార్యక్రమాలు ఎటువంటి ఆటంకం లేకుండా సాఫీగా నిర్వహించారు. గ్రామస్తుల ఐక్యత, భక్తుల విశ్వాసం, సేవాభావంతో నిర్వహించిన ఈ పున్నమి పూజా కార్యక్రమం ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపి విజయవంతంగా ముగిసింది.




## అనంతపురం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అనంతపురం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పోలీస్ ఆసుపత్రిలో మహిళల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పోలీస్ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ శిబిరంలో సాధారణ ఆరోగ్య పరీక్షలతో పాటు గుండె సంబంధిత పరీక్షలు, హృదయ స్పందన పరీక్ష, ద్విమితీయ గుండె ప్రతిబింబ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ అధికారి ఇలియాస్ భాష, ఉప పోలీస్ అధికారులు మహబూబ్ బాషా, శ్రీనివాసరావు, నీలకంఠేశ్వర్ రెడ్డి, పోలీస్ వైద్యురాలు కౌసర్ బేగం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, వెంకటేష్ నాయక్, శ్రీకాంత్ యాదవ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు మధు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో మహిళా పోలీస్ సిబ్బంది, గ్రామ మహిళా సంఘాల సభ్యులు, హోంగార్డులు, మహిళా ఆటో డ్రైవర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు తదితరులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వైద్య సలహాలు, మందులు అందజేశారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, చిన్న సమస్యలైనా నిర్లక్ష్యం చేయకూడదని వైద్యులు సూచించారు. మహిళల ఆరోగ్య పరిరక్షణే కుటుంబ సౌభాగ్యానికి మూలమని వారు పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం మహిళల ఆరోగ్య అవగాహన పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషించిన కార్యక్రమంగా నిలిచింది.

## అంగన్‌వాడీల అక్రమ అరెస్టులు దుర్మార్గం

**సీకేపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో మోకాళ్లపై నిరసన**




**చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్) మార్చి 3:** వేతనాల పెంపు కోసం శాంతియుతంగా నిరసన తెలిపేందుకు విజయవాడ వెళ్లిన అంగన్‌వాడీ కార్యకర్తలను, నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం సీకేపల్లిలో సిఐటియు ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక ప్రాజెక్ట్ ఆఫీస్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు అంగన్‌వాడీలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ వద్ద మోకాళ్లపై నిలబడి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ తీరుపై ఆగ్రహం:** ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జె.వి. రమణ మాట్లాడుతూ.. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి, వారిని నిర్బంధించడం అత్యంత పాశవిక చర్య అని మండిపడ్డారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే కూటమి ప్రభుత్వం, మహిళా అంగన్‌వాడీలను పోలీస్ స్టేషన్లలో ఉంచడం సిగ్గుచేటని విమర్శించారు.

**వేతనాల పెంపు:** పెరుగుతున్న నిత్యవసర ధరలు, ఇంటి అద్దెలు, కరెంటు ఛార్జీలకు అనుగుణంగా అంగన్‌వాడీల వేతనాలను వెంటనే పెంచాలి.

**అరెస్టుల ఉపసంహరణ:** అక్రమంగా అరెస్టు చేసిన అంగన్‌వాడీ నాయకులను, కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలి.

స్పష్టమైన ప్రకటన: గత తొమ్మిదేళ్లుగా కేంద్రం, ఆరేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకుండా వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాయని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

**ఉద్యమ హెచ్చరిక:** అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు, సెక్టార్ లీడర్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు మరియు హెల్పర్లు పాల్గొన్నారు.

## అనంతపురంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ మహిళా విభాగం క్రీడా మహోత్సవం!!



**అనంతపురం, క్రైమ్ మేజర్ న్యూస్.** ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మార్చి 1, 2 తేదీలలో అనంతపురం జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో మహిళా విభాగం క్రీడా మహోత్సవం ఉత్సాహంగా నిర్వహించారు. అనంతపురం మరియు శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన మహిళా సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం డైరెక్టర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఆంధ్రప్రదేశ్ మంగళగిరి వారి మార్గదర్శకత్వంలో, డిప్యూటీ కమిషనర్ అనంతపురం, అసిస్టెంట్ కమిషనర్ అనంతపురం, జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి అనంతపురం, అలాగే, శ్రీ సత్యసాయి జిల్లా అధికారుల ఆదేశాలు మరియు అనుమతులతో నిర్వహించబడింది. వివిధ క్రీడా పోటీలు మహిళా ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు పాల్గొని వంద మీటర్లు, రెండు వందల మీటర్లు, నాలుగు వందల మీటర్లు, ఎనిమిది వందల మీటర్ల పరుగుపందేలు, సంగీత కుర్చీలు, గుండుపోటు విసుర్లు, త్రో బాల్, వాలీబాల్, టెన్నీకాయిట్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, కబడ్డీ, పొడవు దూకుడు మరియు తాడు లాగుడు పోటీలను నిర్వహించారు. రోజువారీ విధుల వల్ల కలిగే అలసటను తగ్గించేందుకు ఈ రెండు రోజుల క్రీడా కార్యక్రమాలు ఎంతో దోహదపడ్డాయని మహిళా సిబ్బంది తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.



### విజేతలకు బహుమతులు

పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ట్రోఫీలు, పతకాలు అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు అన్నపూర్ణ, సుహాసిని, నాగ సునీత, ఉమాబాయి మరియు మహిళా హెడ్ కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళా విభాగం నిర్వహించిన ఈ క్రీడా మహోత్సవం సిబ్బందిలో ఐక్యతను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించిన విశిష్ట కార్యక్రమంగా నిలిచింది.

## 25 లక్షల సభ్యత్వాలే లక్ష్యం

- ఇక ప్రతి ఎన్నికలోనూ జనసేన బరిలోకి
- 11 సీట్లు ఉన్న వైసీపీ కి భవిష్యత్తులో అవిరావు
- ప్రతి కార్య కర్తకు జనసేన అండ
- జనసేన నేతలుషేక్ రియాజ్, చిలకం మధుసూదన్ రెడ్డి




**పెనుకొండ,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలు సాగుతోందనిహిందూపురం పార్లమెంట్ పరిశీలకులు షేక్ రియాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డిలు తెలిపారు.మంగళవారం పట్టణంలోని ఎంక్యూఏ గ్లోబల్ ట్రస్ట్ కార్యాలయంలో జనసేన పార్టీ జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదుపై పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాపంగా జనసేన పార్టీ సభ్యత్వం కార్యక్రమం శరవేగంగా జరుగుతోందని, సభ్యత్వం చేసుకున్న ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని, వారికీ ఏదైనా జరిగితే ఈ సభ్యత్వం ద్వారా ఆదుకోవడం జరుగు తుందన్నారు. ఈ సభ్యత్వనికి 400 తీసుకుని సభ్యత్వం ఇస్తునామని, పెనుకొండలో ఇప్పటి వరకు 1356 జనసేన సభ్యత్వలు ఉన్నాయని, త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు, ఇతర ఎన్నికలలో జనసేన బరిలో ఉంటుందని, ఇంకా ఉత్సాహంతో సభ్య త్వాలు చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల సభ్యత్వాలు చేయడమే జనసేన లక్ష్యమని తెలిపారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తకు జనసేన అండగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి వైసీపీకి భయం మొదలైందనీ, అది ఓర్చుకోలేక జనసేన అధ్యక్షులు పవన్కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై లేనిపోనీ నిందలు వేస్తున్నారు. వచ్చే 2029 లో వైసీపీ కి ఉన్న11 సీట్లు ఉండవని, తెదేపా, బీజేపీ, జనసేనలా కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్ళు అధికారం లోనే ఉంటుందన్నారు. జనసేన పార్టీ బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్రకుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, రాష్ట్ర చేనేత విభాగ నాయకుడు ఎర్రిస్వామి, పెనుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కుమార్, ఐదు మండలాల కన్వీనర్లు జనసేన జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీని ప్రైవేటీకరణ చేస్తే పోరుబాటే!

**-ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పలిశెట్టి దామోదరావు, జీవి నరసయ్య**




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** విద్యుత్ బస్సుల పేరుతో ఆర్టీసీని దశలవారీగా ప్రైవేటీకరణ చేయాలని చూస్తే దశల వారి పోరుబాటుకు సిద్ధమని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదర్ రావు, జీవి నరసయ్యలు హెచ్చరించారు. మంగళవారం స్థానిక వీకే మెమోరియల్ హాలులో ఎంప్లాయిస్ యూనియన్ అనంతపురం జిల్లా రెండవ నిర్మాణ సభ ఆర్ వి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథులు పలిశెట్టి దామోదరావు, నరసయ్యలు మాట్లాడుతూ ఏపీఎస్ఆర్టీసీ లో ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో విద్యుత్ బస్సులను ప్రవేశపెట్టడం ఆర్టీసీకి భవిష్యత్తులో తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, సొంత బస్సులో వాటా క్రమంగా తగ్గిపోతుందని, ఆదాయ వనరులు ప్రైవేట్ ఆపరేటర్ల చేతిలోకి వెళ్లిపోయి... ఆర్టీసీ సంస్థ మనుగడకే ప్రమాదం ఏర్పడి.. ప్రజా రవాణా వ్యవస్థ కనుమరుగు అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీలో ప్రవేశపెట్టే విద్యుత్ బస్సులు అన్నిటిలో ఆర్టీసీ సిబ్బందిని వినియోగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల సీనియార్టీ జాబితాలో ఉత్పన్నమైన సమస్యలతో ఇప్పటివరకు 3300 మంది మాత్రమే పదోన్నతులు వచ్చాయని, ఇంకా అనేకమంది అర్హత కలిగిన ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చేందుకు న్యాయపరమైన చిక్కులు తొలగించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు, పిఆర్సి అరియర్స్ ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతపురం డిప్యూటీ సీఎంఈ రమేష్, అనంతపురం డిపో మేనేజర్ శ్రీకాంత్ పాల్గొని తమ సందేశాన్ని ఇచ్చారు. సమావేశంలో ఈ యు రాష్ట్ర కార్యదర్శి నబి రసూల్, కడప జోన్నల అధ్యక్షులు పిఎస్ ఖాన్, జోనల్ కార్యదర్శి కార్యదర్శి రాజశేఖర్, ఏపీ జెఎసి అమరావతి జిల్లా అధ్యక్షులు దివాకర్ రావు, నాయకులు సతీష్ గౌడ్, మల్లారెడ్డి, పెద్దయ్య, చిన్నప్ప, శివప్రసాద్ తో పాటు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, సెక్యూరిటీ అసోసియేషన్ నాయకుడు ఏవి ప్రకాష్ నాయుడు పాల్గొని ప్రసంగించారు.

### ఈయూ అనంతపురం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

రెండవ నిర్మాణ మహాసభలో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా ఆర్ వి భాస్కర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎమ్మెస్ రాజు, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ గా పిఎస్ ఖాన్, జిల్లా కార్యదర్శిగా కే కొండయ్య, జిల్లా ప్రచార కార్యదర్శిగా కేక, జిల్లా కోశాధికారిగా పి శ్రీనివాసరావుతో పాటు మరో 20 మంది నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## చెన్నేకొత్తపల్లిలో ఇంటింటికీ వెళ్లి
# పన్నుల వసూలు

**చెన్నేకొత్తపల్లి:(మేజర్ న్యూస్) మార్చి 3:** మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి పంచాయతీ పరిధిలో మంగళవారం పన్నుల వసూలు కార్యక్రమం ముమ్మరంగా సాగింది. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో, పెండింగ్‌లో ఉన్న ఇంటి పన్నులు, ఇతర పన్నులను వసూలు చేసేందుకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

**అధికారుల పర్యవేక్షణ:** ఎంపీడీవో బాలకృష్ణ మరియు ఈఆర్డీవో అశోక్ నాయక్ స్వయంగా రంగంలోకి దిగి, పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటినీ సందర్శించారు. పన్ను చెల్లింపు ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రజల నుంచి నేరుగా పన్నులు సేకరించారు.

**అవగాహన:** గ్రామాభివృద్ధి పనులకు పన్నులే కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా పన్నులు చెల్లించి సహకరించాలని అధికారులు కోరారు.

స్పందన: అధికారుల పిలుపు మేరకు గ్రామస్థులు సానుకూలంగా స్పందించి,



తమ బకాయిలను చెల్లించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**అధికారుల విజ్ఞప్తి:** పన్నులు సకాలంలో చెల్లించడం ద్వారానే గ్రామంలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పన సాధ్యమవుతుందని ఎంపీడీవో ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇంకా బకాయి ఉన్నవారు తక్షణమే చెల్లించి జరిమానాల నుండి తప్పించుకోవాలని సూచించారు.

## 'మద్దన కుంటలో త్రాగునీటి సమస్య' వార్తకు స్పందన

### ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసిన అధికారులు

సూర్య ఎఫెక్ట్

**అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 03:** మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలో గత 15 రోజుల నుండి త్రాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు ఖాళీ బిందెలతో రోడ్డులో పైతాయించిన వార్త నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఆ వార్తకు సంబంధించి అధికారులు స్పందించారు. ఎట్టకేలకు మదనకుంట గ్రామంలో ట్రాక్టర్ ట్యాంకర్ల ద్వారా త్రాగునీటి సరఫరా అధికారులు ముందు నుండి మరి త్రాగునీటి సరఫరా చేశారు. ఈ విషయంపై గ్రామస్తులు నేటి దినపత్రిక సూర్య దినపత్రిక కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోవు వారం లోపల కొత్త



బోరు వేయిస్తామని అలానే త్రాగునీటి సమస్య స్వచ్ఛతపై ఎప్పటికప్పుడు అధికారులు నిబద్ధత బాధ్యతగా వ్యవహరిస్తారని గ్రామస్తులు ప్రజలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఎంపీడీవో రామారావు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈరన్న, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మరియు గ్రామస్తులు కేంచమ్మ, రత్నమ్మ, లింగమ్మ, యశోదమ్మ, కాంతమ్మ, శంకరమ్మ, సిద్ద లింగమ్మ, యంజారప్ప, నాగరాజు, శివన్న, రామప్ప, నాగప్పలు ఉన్నారు.



## చంద్రగ్రహణంతో మూతబడిన లేపాక్షి ఆలయం..

**లేపాక్షి మేజర్ న్యూస్:-** చంద్రగ్రహణం కారణంగా లేపాక్షి ఆలయం 3 వ తేదీన ఉదయం 8.30 గంటలకు మోయడం జరిగింది, ఆ తర్వాత నాలుగో తేదీన ఉదయం 8 గంటల నుండి దర్శనాలు ప్రారంభం అవుతాయని ఈవో నరసింహమూర్తి తెలిపారు, 4 వ తేదీన ఆలయ అర్చకులు, శ్రీనివాసులు,లక్ష్మీ నరసింహ శర్మ లు ఆలయం శుద్ధి చేసిన తర్వాత భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు.

## ఆర్‌డీటీకి ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు ఆలస్యం..

### దివ్యాంగ సంఘాల నాయకుల ఆందోళన

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 03:** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డీటీ) సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు ఆలస్యమవుతున్నందున భవిష్యత్తులో సేవలు కొనసాగించడంలో



ఇబ్బందులు ఎదురవుతాయని దివ్యాంగ సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌డీటీ మెయిన్ ఆఫీసులో ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెరర్‌ను కలిసిన నాయకులు.. బత్తలపల్లి హాస్పిటల్‌లో వికలాంగులకు అందుతున్న వైద్య సేవలు, సహాయ పరికరాలు, బుక్కరాయసముద్రంలో మానసిక వికలాంగుల సేవలు, పంగల్ రోడ్డులో అనాథలకు అందుతున్న విద్యా సౌకర్యాలపై చర్చించారు. ఏ పరిస్థితుల్లోనైనా ఈ సేవలు ఆగిపోకూడదని డిమాండ్ చేశారు. మాంచో ఫెరర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం రెండు-మూడు నెలల వరకు ఇబ్బంది లేదని, అయితే ఎఫ్ సి ఆర్ ఏ మంజూరు ఆలస్యమైతే తీవ్ర సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు వసంత్ కుమార్, కార్యదర్శి రాజేష్, కళ్యాణదుర్గం మండల అధ్యక్షుడు దొన స్వామీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం
# అందించిన వైసీపీ నాయకులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన నల్లమాడ ఎస్సీ కాలనీలో అలంక గంగులమ్మ (85) అనారోగ్యంతో మృతి చెంద డంతో ఆ కుటుంబాన్ని వైసిపి నాయకులు పరామర్శించి రూ.5000



రూపాయలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి పొరకల రమణ బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అంద జేయడం జరిగింది. ఆయనతోపాటు మండల కన్వీనర్ చిట్టి బాల ఆదినా రాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు ఉన్నారు. ఆర్థిక సాయం అందజేసిన వైఎస్ఆర్ సీపీ నాయకులకి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా హోలీ సంబరాలు

**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండలంలోని గాజు లవారిపల్లి తండా నందు మంగళవారం హోలీ పండుగ సందర్భంగా తండాలోని మారెమ్మగుడి



వద్ద ఘనంగా హోలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం హోలీ పండుగ మరింత ఘనంగా జరుపుకోవాలని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు బి.రాంప్రసాద్ నాయక్, ఎంపిటిసి గోపాల్ నాయక్, టీచర్ హరినాయక్, శంకర్ నాయక్, సాయి నాయక్, పెద్దఎత్తున యువకులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అగ్నికీలలు - జీవనాధారం బూడిద

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలంలోని పైడేటి గ్రామంలో సుబ్రహ్మణ్య స్వామి దేవస్థానం పక్కన జీవనోపాధి కోసం చిన్న హోటల్ నిర్వహిస్తున్న శివశంకర్‌కు



సోమవారం అర్ధరాత్రి భయానక పరిస్థితి ఎదురైంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి హోటల్ మొత్తం అగ్నికి ఆహుతైంది.మంటలు వేగంగా వ్యాపించి లోపల ఉన్న మూడు రిఫ్రిజిరేటర్లు పూర్తిగా కాలిపోయాయి. అలాగే కిరాణా సరుకులు, వంట సామగ్రి, ఇతర వస్తువులు దగ్ధమయ్యాయి. అర్ధరాత్రి సమయం కావడంతో భారీ నష్టం జరిగింది.ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల 50 వేల వరకు ఆర్థిక నష్టం వాటిల్లినట్లు బాధితుడు వాపోయాడు. బతుకు బండిని లాగడానికి పెట్టుకున్న హోటల్ కళ్లముందే బూడిదైపోయింది అంటూ శివశంకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం హోటల్ దగ్గరికి వచ్చి చూసే సమయానికి జరిగిపోయిన నష్టం తిరిగిరాని దశకు చేరింది.ఈ ఘటనపై విద్యుత్ శాఖ అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధితుడికి ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని హోటల్ యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

## వివాహానికి పదివేల ఆర్థిక సహాయం అందించిన దండు శ్రీనివాసులు

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం సీ.బండమీదపల్లి గ్రామానికి చెందిన కుంచపు అరుణ ఆదెప్ప కూతురు దివ్య వివాహానికి శింగనమల మార్కెట్ యార్డు చైర్మన్ దండు



శ్రీనివాసులు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషకరమని తెలిపారు.వారి వైవాహిక జీవితం ఆనందంగా సుఖ,సంతోషాలతో ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ వాణిజ్య విభాగ కార్యదర్శి దేరంగుల శంకరయ్య ,సోము పాల్గొన్నారు.

## రైలు కిందపడి వృద్ధుడు ఆత్మహత్య

### మృతుడు నగరంలోని ఆరవ రోడ్డుకు చెందిన వ్యక్తిగా గుర్తింపు

**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 03:** నగర సుభారిలోని తాటిచెర్ల గార్లదిన్నె రైల్వే స్టేషన్ల మధ్యలో ఉన్న 226/26-28 కిలోమీటర్ రాయి వద్ద గూడ్స్ రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు



అందించిన సమాచారం మేరకు అనంతపురం రైల్వే ఎస్సై వెంకటేష్ తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతుడు అనంతపురం నగరంలోని ఆరవ రోడ్డుకు చెందిన సంఘ ఈశ్వరయ్యగా (68) గుర్తించారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న తను జీవితంపై విరక్తి చెంది రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లుగా వారి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఆయన వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## మృతురాలికి ఎమ్మెల్యే కందికుంట నివాళులు

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ముండ్లవారిపల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రభాకర్ భార్య ప్రభావతి (45) మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి శాసన



సభ్యులు కందికుంట వెంకటప్రసాద్ గ్రామానికి చేరుకొని మృతదేహానికి నివాళులర్పించారు. ఇతనికి కూతురు, కుమారులు ఉన్నారు. ప్రభాకర్ కు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. నివాళులర్పించిన వారిలో మండల కన్వీనర్ శ్రీరాములు నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ రవిశంకర్, రెడ్డప్ప, రామాంజులు, నరసింహులు, రెడ్డప్ప రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ నిధుల దుర్వినియోగం

### - బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రంగనపల్లి, ఓర్సువాళ్లపల్లి, గడ్డంవారిపల్లి, టి.ఎన్.పల్లె గ్రామాల్లో పింఛన్ సొమ్మును సచివాలయ సిబ్బంది తమ సొంత అవసరాలకు వాడుకున్నట్లు పింఛన్ లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు. పింఛన్ డబ్బులు సమయానికి అందక పోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అలాగే మండల పరిధిలోని ఎదురుదోన గ్రామంలో ఓ పంచాయతీ కార్యదర్శి బదిలీ సందర్భంగా ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఆ అధికారి రూ.2,22,000 దారి మళ్లించినట్లు మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది.మండలం లో మరికొన్ని గ్రామాల్లో కూడా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్నాయని, కొంతమంది పింఛన్ లబ్ధిదారులు బయట ప్రాంతాల్లో నివసించడం వల్ల సమయానికి లేకపోవడాన్ని అవకాశంగా తీసుకుని ఆ నిధులను తమ సొంత అవసరాలకు వినియోగించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని సంబంధిత అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సమాచారం.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## గోవింద నామస్మరణతో
# మారుమ్రోగిన చిలమత్తూరు

– జై నరసింహ శ్రీ నరసింహ అంటూ సాగిన రథం

**చిలమత్తూరు మేజర్ న్యూస్ :-** చిలమత్తూరు లో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గోవిందా గోవిందా అంటూ గోవిందా నామ స్మరణ మధ్యన శ్రీ భూనీల సమేత లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మ రథోత్సవం ముందుకు సాగింది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో భూనీల సమేత లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను ఆలయ కమిటీ ఆధ్వర్యములో వేద పండితులు పంచామృత అభిషేకశీ అర్చనలు విశేష పూజలు నిర్వహించారు అనంతరం ఉపవాస దీక్షతో బ్రాహ్మణులు భూనీల సమేత లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి విగ్రహాలను పుర వీధుల్లో గుండా ఊరేగింపుగా ఆలయం నుండి బ్రహ్మరథం వరకు మంగళ వాయిద్యాలు నడుమ స్వామి వారిని ఊరేగింపు గా తీసుకువచ్చారు అనంతరం ఉత్సవ విగ్రహాలను బ్రహ్మరథం పై వుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి కనుమ లక్ష్మీ నరసింహ స్వామి పాదాల గోవిందా గోవిందా అంటూ భక్తజనుల నినాదాల మధ్యన రథత్సవం ముందుకు సాగింది సంజీవరాయిని పల్లి రోడ్డు నుండి దిగువ బస్టాండు వరకు బ్రహ్మ రథోత్సవం ను కనుమ లక్ష్మీ నరసింహ స్వామి పాదాల గోవిందా గోవిందా అంటూ యవకులు పెద్దలు ఉత్సహాశీతో బ్రహ్మ రథోత్సవం ను ముందు లాగేరు స్వామి బ్రహ్మ రథోత్సవం ను కనులారా చూసేందుకు భక్తులు ఆంధ్ర కర్ణాటక చెందిన వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చంద్ర గ్రహణం కారణంగా స్వామి బ్రహ్మ రథోత్సవం ను తొందరగా ముగించి శ్రీ భూనీల సమేత లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహాలను తిరిగి ఆలయం వద్దకు చేర్చి ఆలయ తలపులు మూసివేయడం జరిగింది.బ్రహ్మ రథోత్సవం లో డ్రోన్ తో ప్రత్యేక నిఘా జిల్లా ఎస్పీ ఆదేశాలతో శాంతి భద్రతల పరిరక్షణ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల తో పోలీస్ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది రథం వెళ్లే ప్రాంతాల ప్రాంగణం పరిసర ప్రాంతాలు రహదారులు పార్కింగ్ ప్రాంతాలు తదితర ప్రాంతాలపై డ్రోన్ కెమరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు బ్రహ్మ రథోత్సవం సమయములో గుంపుల నియంత్రణ ట్రాఫిక్ సజావుగా సాగడం అనుమానస్పద వ్యక్తులు లేదా ఘటనలను తక్షణమే





గుర్తించి చర్యలు తీసుకొనే ఉద్దేశ్యంతో ఈ డ్రోన్ కెమెరా ను ఉపయోగించారు హిందూపురం డీఎస్పీ మహేష్ ఆధ్వర్యములో రూరల్ సీఐ జనార్ధన్,చిలమత్తూరు ఎస్సై మునీర్ అహ్మద్,ఎస్సై నరేంద్ర,లింగన్న సిబ్బంది తో మహిళా పోలీస్ సిబ్బంది మోహరించి రథోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బ్రహ్మ రథోత్సవం సందర్భంగా పలువురు దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.త్రాగునీరు మజ్జిగ పానకం లడ్డు లు కూడా పంపిణి చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116





**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు (బుధవారం రాత్రి) శ్రీవారు బ్రహ్మ గరుడోత్సవం (గరుడసేవ) వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. బ్రహ్మ గరుడ సేవలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు స్వామి ఇలవేల్పులు తరలిరానున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా బీపీ నారాయణప్ప శెట్టి, రెడ్డమ్మ కుటుంబ సభ్యులు, మేరీ వర్తకులు కుటాగుల్ల వాసులు వ్యవహరించనున్నారు.

## వైభవంగా శ్రీ కరిబసవేశ్వర స్వామి
# ఫలహార పూజ వేడుకలు



**అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 03:** మండల కేంద్రమైన అమరాపురం గ్రామంలో వెలసిన శ్రీ కరిబసవేశ్వర స్వామి దేవాలయం నందు వైభవంగా కరిబసవేశ్వర స్వామివారి ఫల హార పూజ మరియు శ్రీదేవి మహత్యం అనే కథ శ్రవణం వైభవంగా దేవాలయ నిర్వాహకులు ఎం.డి. నాగేంద్రప్ప ,ఇంద్రమ్మ, రాంప్రసాద్ తదితరుల సమక్షంలో మంగళవారం పౌర్ణమి దినం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కరివసవేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారి మూల విరాట్ విగ్రహానికి తెల్లవారుజామునే ఆలయ అర్చకులు అభిషేకం, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం నవగ్రహ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా పురోహితులు దేవాలయ ప్రాంగణంలో హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి అమ్మవారి పురాణ శ్రవణం , భజన కార్యక్రమాన్ని దేవి ఉపాసకులు వీరాపురం తిప్పే స్వామి, బాలేపల్లి మంజునాథ్, సత్యనారాయణస్వామి లు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి విశేష పూజలను నిర్వహించారు. అదేవిధంగా కరిబసవేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన ఫల హార పూజను దేవాలయ అర్చకులు ఇంద్రమ్మ, ఎండి నాగేంద్రప్ప, తనయుడు రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు మొక్కుబడిగా స్వామివారికి ఫల హార న్ని ఇవ్వడం ద్వారా విశేష పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం నందు ఆంధ్ర తో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.





## పంపనూరు లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

– స్వామివారి రథమును భక్తులతో కలిసి లాగిన ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆత్మకూరు మండలం పంపనూరు కొండపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా సాగింది. ఈ రథోత్సవంకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. చంద్ర గ్రహణం నేపథ్యంలో అనుకున్న సమయం కంటే ముందే రథోత్సవాన్ని నిర్వహించారు. ఉదయం 8గంటలకే ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి. మడుగు తేరు ప్రారంభించారు. ఆ తర్వాత రథోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు ఆలయ నిర్వాహకులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా ఆమె కుటుంబ సభ్యులు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో పాల్గొన్నారు. ఆ తర్వాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వందలాది మంది భక్తులు తరలిరావడంతో పంపనూరు కొండ జనసంద్రంగా మారింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలని నిర్వాహకులకు, పోలీసులకు ఎమ్మెల్యే సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజలందరిపై స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. త్వరలో పంపనూరు క్షేత్రంలో జరగబోయే అభివృద్ధి పనులతో ఈ ప్రాంతానికి ఒక ప్రత్యేక గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఇస్కాన్ గోశాల నిర్వహణకు రూ. 14.17 లక్షల విరాళం

**రాప్తాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరూరు గ్రామానికి చెందిన తమ్మినేని నరసింహులు తమ్మినేని రాజకుమారి దంపతులు అనంతపురం నగరం వద్ద ఉన్న ఇస్కాన్ గోశాల సంరక్షణకు రూ. 14. 17 లక్షల భారీ విరాళాన్ని ఇస్కాన్ నిర్వాహకులు దామోదర్ ప్రభుదాసు గారికి అందించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా మంగళవారం వారు ఒక ప్రకటనలో తెలుపుతూ గోశాల నిర్వహణ ఎంతో పుణ్యకార్యం అని అలాంటి గో సేవకు తమ వంతు సహాయంగా గతంలో కూడా 12 లక్షలు విరాళాలు అందించామని అదేవిధంగా సనాతన ధర్మాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు ప్రతి ఒక్కరు గోవులను రక్షించి మూగజీవాలకు సేవ చేయడం మహాభాగ్యం అని ఇలాంటి పవిత్ర కార్యానికి తమ వంతు సహాయ సహకారాలు అందించడం పూర్వజన్మ పుణ్యఫలం అన్నారు . ప్రతి ఒక్కరు మూగజీవాలను ప్రేమించి వాటి సంరక్షణకు తగినంత సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు కూడా ఎన్నో చేస్తామని వారు తెలిపారు.



## 40మందికి రక్తదానం చేసిన డ్రైవర్ కృష్ణను సన్మానించిన సిపిఐ నాయకులు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఆపదలో ఉన్న 40మందికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన ఉరవకొండ పట్టణానికి చెందిన ఏఐటీయూసీ నాయకులు కారు డ్రైవర్ కృష్ణ ను మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి, ఉరవకొండ నియోజకవర్గం సిపిఐ నాయకులు చెన్నా రాయుడు మాట్లాడుతూ రక్తదానం అనేది మహాదానం అని, అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన రోగులకు ఇది ప్రాణాధారం అవుతుందని పేర్కొన్నారు. రక్తదాతలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రశంసించారు. సన్మాన కార్యక్రమంలో రక్తదాతకు శాలువా, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం రక్తదాత కృష్ణ మాట్లాడుతూ ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి కనీసం సంవత్సరానికి ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. యువత ముందుకు వచ్చి స్వచ్ఛంద రక్తదాన శిబిరాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం నాయకులు బసవరాజు, ప్రసాద్, ఉరవకొండ పార్టీ మండల కార్యదర్శి గన్నే మోహన్, మహిళా సమైక్య నాయకురాలు నూర్జహాన్, పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్‌పై అక్రమ అరెస్టులకు భయపడదే లేదు



కనేకల్లు, మేజర్ న్యూస్ : అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన కోరికలు తీర్చాలని ధర్నా నిర్వహిస్తున్న సమయంలో ప్రభుత్వము పోలీసులతో అరెస్టు చేయడం దుర్మార్గమని అర్హతలకు భయపడేది లేదని అంగనవాడి వర్కర్లు నినాదాలు చేశారు. కనేకల్ పట్టణం నందు మంగళవారం బస్టాండ్ నందు అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. విజయవాడలో జరిగిన అంగన్వాడి వర్కర్స్ పై పోలీసుల దాడులను అక్రమ అరెస్టులను ఖండించాలని అంగన్వాడి కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండ్ ముందు రాస్తారోకో చేపట్టడం జరిగింది. అనంతరం అంగన్వాడీ నెంబర్ లీడర్ పార్వతి మాట్లాడుతూ విజయవాడలో అక్రమంగా అరెస్టు అయిన అంగన్వాడి వర్కర్స్ ను వెంటనే విడుదల చేయాలని, మహిళలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో గౌరవం మహిళల మీద కన్నెత్తి చూస్తే వారి మీద వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో లోకేష్ చాలా చక్కగా చెప్పారు. కానీ ఇక్కడ మాత్రం అంగన్వాడి వర్కర్లను పోలీసు వారితో దాడులు చేపించి అక్రమంగా అరెస్టు చేయించడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్స్ అందరు పాల్గొన్నారు.

## ఎండిన పంటను చూసి రైతు ఆత్మహత్య



అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 03: మండల పరిధిలోని పి శివరాం గ్రామానికి చెందిన రైతు కే నాగరాజు (55) తనకున్న పొలంలో బోరు బావి తవ్వి పంటలు సాగు చేస్తున్న తరుణంలో ఈ సీజన్ నందు రాగులు పంట సాగు చేశాడు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోరుబావిలో నీరు రాకపోవడం దీనికి తోడు మండే ఎండలతో రాగి పంట చూస్తుండగానే ఎండిపోయింది అందువలన సాగుకు చేసిన అప్పులు ఒక్కసారిగా రైతు కళ్ళ ముందు తిరిగేసాగడంతో సకాలంలో అప్పు తీర్చకపోతే పరువు పోతుందని భావించిన నాగరాజు ఆదివారం సాయంత్రం పొలం వద్ద పత్తి పంటకు పిచికారి చేసే పురుగు మందు తాగాడు. అక్కడే ఉన్న చుట్టుపక్కల రైతులు చూసుకొని హుటా హూటి న మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ సోమవారం ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలుపడంతో భార్య లక్ష్మక్క ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా?

### ఆగ్రహం వ్యక్తం చేసిన అంగన్ వాడీలు

### సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన



రాయదుర్గం, మేజర్ న్యూస్: పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లేదని, ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, యూనియన్ లీడర్లను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛలో విజయవాడకు వెళ్లిన వారిని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం వారు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ప్రధాన రహదారిపై గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్లతో పాటు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ, ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా చెబుతూ, సమస్యల పరిష్కారాన్ని కోరుతున్న అదే మహిళలను అక్రమంగా అరెస్టులు చేయడం దేనికి సంకేతమో కూటమి పెద్దలే సమాధానం చెప్పాలన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తున్నారని, గత ప్రభుత్వంలో 42 రోజులు ధర్నాలు చేసినా వైఎస్ జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆ సందర్భంలో టీడీపీ నాయకులు అంగన్ వాడీలు ధర్నా చేస్తున్న శిబిరాల వద్దకు వచ్చి మీకు మేము అండగా ఉంటామని, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని, మీరందరూ మా ఆడపడచులు అంటూ మాట్లాడి, నేడు అదే ఆడపడచులను కూటమి నాయకులు అరెస్టులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. మీరు చేయిస్తున్న అక్రమ అరెస్టులు చూస్తుంటే ఆడపడచుల పట్ల మీకు ఎంతమేర చిత్తశుద్ధి ఉందో అవగతం చేసుకోవచ్చన్నారు. వేతనాలు పెంచమని అడిగితే అరెస్టులు చేయించడం చంద్రబాబు నైజమా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో అంగన్ వాడీ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాజీలేని పోరాటం చేయడానికి మరోసారి సిద్ధం కావాల్సి వస్తుందని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాకు సీపీఎం పట్టణ నాయకులు నాగరాజు, మధు, ఆంజనేయులు, నాగరాజు, అశోక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధిక, రుద్రమ్మ, చంద్రకళ, మెహ్రూన్, రుబీనా, మల్లక్క శోభ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని జయించి జాతీయ స్థాయికి..



**మట్టిలో విరిసిన ఆణిముత్యానికి చేయూత అందించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు**

### సహాన క్రీడాపోటీలకు వెళ్లేందుకు ఆర్థిక సాయం చేసిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : కష్టాలు మనిషిని కుంగదీయవు, కొత్త దారిని చూపిస్తాయని నిరూపించింది కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన కురుబ సహాన పేదరికం, తండ్రి లేని లోటు, శారీరక వైకల్యం.. ఇవేవీ ఆమె ఆశయానికి అడ్డుకట్ట వేయలేకపోయాయి. మంగళవారం పారా బ్యాడ్మింటన్ విభాగంలో జాతీయ స్థాయికి ఎంపికై తన గ్రామానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. గత నెల ఫిబ్రవరి 25, 26 తేదీల్లో విజయనగరంలో 'పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్' ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సహాన అద్భుత ప్రదర్శన కనబరిచింది. ప్రత్యర్థులను చిత్తు చేస్తూ విజయం సాధించి, భువనేశ్వర్‌లో జరగనున్న 7వ జాతీయ పారా బ్యాడ్మింటన్ పోటీలకు అర్హత సాధించింది. ఈ క్రీడలు మార్చి 6 నుండి 11వ తేదీ వరకు నిర్వహించబడతాయి.

**కన్నీటి వెనుక పోరాటం :**

వర్లి గ్రామానికి చెందిన సహాన నేపథ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన సహానను, ఆమె తల్లి కూలి పనులు చేస్తూ అతి కష్టం మీద చదివిస్తోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ, సహాన తన క్రీడా కలలను వదులుకోలేదు.అయితే ఈనెల 6తేదీ నుండి 11వరకు జరిగే జాతీయ స్థాయి పారా స్పోర్ట్స్ క్రీడా పోటీలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న క్రీడా కారిణికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేయూత అందించారు.

కళ్యాణదుర్గం మండలం వర్లీ గ్రామానికి చెందిన క్రీడాకారిణి కురుబ సహన ?భువనేశ్వర్‌లో జరిగే జాతీయ పోటీలకు వెళ్ళడానికి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సహాన పరిస్థితిని చూసి వర్లి గ్రామస్తులు చొరవ తీసుకున్నారు. వారి విజ్ఞప్తి మేరకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ తక్షణమే స్పందించింది. ట్రస్ట్ తరపున రూ.10,000/- రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేసి, సహానను ఘనంగా సన్మానించారు. ?"సహాన వంటి ప్రతిభావంతులు ఆర్థిక కారణాల వల్ల వెనకబడకూడదు. ఆమె జాతీయ స్థాయిలో విజయం సాధించి రాష్ట్రానికి కీర్తి తేవాలని ఆకాంక్షిస్తున్నాం."

# మండలంలో సిడిపిఓ కార్యాలయంలో అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ నిరసన



గుడిబండ మేజర్ న్యూస్: గుడిబండ మండల కేంద్రంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగనవాడి టీచర్స్ హెల్పర్స్ లు మంగళవారం సిడిపిఓ కార్యాలయం ముందు సిఐటియు నాయకులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగనవాడి టీచర్లు మాట్లాడుతూ విజయవాడలో తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిర్వహిస్తున్న తమ అంగనవాడి కార్యకర్తల సమ్మెను భగ్నం చేసి మహిళలను బలవంతంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య ఉల్లంఘనామని ఆరోపించారు. అంగనవాడి లకు కనీస వేతనాలు ఉద్యోగ భద్రత పెండింగ్ బిల్లుల సమస్య పరిష్కారం వంటి న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న సిబ్బందిపై ప్రభుత్వం కట్టిన చర్యలు తీసుకోవడం తగదని అరెస్ట్ చేసిన వారిని తక్షణ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత బలపతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని లేనిపక్షంలో సిఐటియు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిబండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమరాపురం గుడిబండ అంగనవాడి యూనియన్నా యకులు,లక్ష్మీదేవి, దేవీరమ్మ,సుజాత, నాగవేణి,అనసూయ,రామక్క,నాగమణి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగనవాడి టీచర్లు హెల్పర్లు సెక్టర్ లీడర్లు కల్పన కళావతి తిప్పమ్మ తదితరులతో పాటు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అమరా పురం,గుడిబండ, కార్యకర్తలు ఆయాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దుర్మార్గపు దాడులను ఖండిస్తూ నిరసన

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో ఐఎఫ్ టీ యూ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్, రాయలసీమ విద్యావంతుల వేదిక , ఎస్సీ ఎస్టీ జేఏసీ , పూలే యువజన సంఘం, కుల నిర్మూలన పోరాట సంఘం, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి, అరుణోదయ తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అమెరికా ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం నశించాలి, ఇరాన్ దేశం మీద చేసిన దాడిని వ్యతిరేకించండి నినాదాలు చేస్తూ టవర్ క్లాక్ దగ్గర నిరసనను తెలుపుతూ ప్రజాసంఘాల నాయకులు మాట్లాడడం జరిగినది . ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా సిపిఐ ఎంఎల్ బరేషన్ జిల్లా కార్యదర్శి వేమన్న వహించినారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ , ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, రాయలసీమ విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి వెంకటేష్, పూలే యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర చర్ల హరి , అరుణోదయ నాయకులు చంద్రప్ప, ఐ ఎఫ్ టి యు నగర అధ్యక్షులు దావీద్ , అనంత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రాహుల్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి కార్యదర్శి టివి రెడ్డి తదితరులు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం మరియు ఇజ్రాయెల్ దురాక్రమణ విధానాలు ప్రపంచ శాంతికి తీవ్రమైన ముప్పు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలపై కొనసాగుతున్న దాడులకు అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, సైనిక మద్దతు ఇస్తోందని విమర్శించారు. తాజాగా ఇరాన్ దేశ అధ్యక్షుడు ఖమేనీ వారి కుటుంబ సభ్యులను వారి బంగ్లా మీద బాంబులు వేసి హత్యలు చేయడం ఈ దుర్మార్గపు అమానుష హత్యాకాండను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఆ దేశ నాయకత్వంపైన జరిగిన దాడులు అంతర్జాతీయ చట్టాలకు, ఐక్యరాజ్యసమితి ప్రమాణాలకు విరుద్ధంగా అమెరికా ఇజ్రాయిల్ దేశాలు వ్యవహరించడం జరుగుతున్నది. వియత్నాం నుండి ఆఫ్ఘనిస్తాన్ దేశాలలోని సర్వభౌమత్వాన్ని దెబ్బతీస్తూ ఆ దేశాల అంతర్గత విషయాలలో కలగజేసు కుంటూ అమెరికా జోక్యాన్ని వ్యతిరేకిస్తూ ఆ దేశాలలోని ప్రజలు అమెరికా




మిలటరి సైన్యాన్ని ప్రతిఘటించిన చరిత్రను గుర్తుచేస్తూ, సామ్రాజ్యవాద శక్తులు ఎంత బలంగా కనిపించినా ప్రజా శక్తి ముందు నిలవలేవని స్పష్టం చేశారు. యుద్ధాలు ప్రజల భద్రత కోసం కాకుండా, బహుళజాతి కార్పొరేట్ సంస్థల లాభాల కోసం జరుగుతున్నాయని, సాధారణ ప్రజల ప్రాణాలు బలైపోతున్నాయని తెలిపారు. ఆయుధ వ్యాపారుల ప్రయోజనాల కోసమే ఈ యుద్ధ రాజకీయాలు నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇరాన్ భారతదేశానికి స్నేహపూర్వక దేశమని, చౌక ధరలకు చమురు సరఫరా చేసిన దేశంపై దాడులు జరుగుతుండడం వలన మన దేశ ఆర్థిక ప్రయోజనాలకు తీవ్ర నష్టం జరుగుతున్నది. భారత ప్రభుత్వం స్వతంత్ర మరియు అలీన విదేశాంగ విధానాన్ని పాటిస్తూ అమెరికా-ఇజ్రాయెల్ దాడులను ఖండించి, ప్రపంచ శాంతి మరియు దేశ సార్వభౌమత్వాన్ని కాపాడే వైఖరిని అవలంబించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. ప్రపంచాన్ని యుద్ధాల మంటల్లోకి నెట్టే అమెరికా యుద్ధోన్మాదాన్ని ప్రజలంతా ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు రాజశేఖర్ శెట్టి, లక్ష్మీనారాయణ నరసప్ప , సాంబ, నాగరత్నమ్మ దాదుబీ, పీడియాష్యు జిల్లా కమిటీ సభ్యులు వినోద్, అరుణోదయ రాజేష్ , లిబరేషన్ పార్టీ వలి పరశురాముడు బాలు బీమా , తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న రైతు నాగరాజు పొలాన్ని సందర్శించిన వ్యవసాయ అధికారులు



అమరాపురం మేజర్ న్యూస్ మార్చి 03: మండల పరిధిలోని పి శివరాం గ్రామానికి చెందిన రైతు కే నాగరాజు ఎండిన పంటను చూసి రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటనపై స్థానిక మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తోటి అధికారులతో కలిసి బాధిత ఆత్మహత్య చేసుకున్న నాగరాజు పంట పొలాలను మరియు బోరుబావిని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం బోరు వేసుకున్న విషయం వాస్తవమే అన్నారు. అలానే ఆ బోరు బావిలో ఉన్నటువంటి భూగర్భ జలాల్లో నీళ్లు లేకపోవడంతో ఆగిపోవడం ఆగిపోయిన తర్వాత వేరే రైతు పొలం నుండి నీళ్లు తెచ్చుకొని పంట పండించడం అప్పటికి పంట ఎండిపోతూ ఉండడం గ్రహించి ఆయన తెచ్చిన అప్పు ఎలా తీర్చాలో తెలియక ఆత్మహత్య చేసుకున్న విషయం భార్య లక్ష్మక్క అక్కడున్నటువంటి రైతులు సమాచారం అందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ శివజ్యోతి, విఆర్ఓ సత్యరత మరియు బాధ్యత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఆర్డిటి ఎఫ్సిఏఆర్ఏ రెన్యువల్ ఉద్యమానికి తరలిరండి

### వైసీపీ నాయకుల పిలుపు.



కుందుర్పి(మేజర్ న్యూస్) : ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ కోసం ఈ నెల 10వ తేదీన చేపట్టిన భారీ ఉద్యమానికి నియోజకవర్గ ప్రజలందరూ తరలిరావాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని స్థానిక ఫాదర్ ఫెర్రర్ ఆలయం వద్ద వైసీపీ మండల కన్వీనర్ కురువ హనుమంతరాయుడు ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణ శాస్త్రి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నాగరాజు బీసీ సెల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ రాము మండల ఉపాధ్యక్షులు భీమప్ప మాజీ జడ్పిటిసి రాజగోపాల్ ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ అత్యంత వెనుకబడి, ఎడారిగా మారిన అనంతపురం జిల్లాలో దత్తత తీసుకున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ విద్య వైద్య ఉపాధి వ్యవసాయ రంగాలతో పాటు అనేకమందికి ఉద్యోగాలు కల్పించి, కులమత రాజకీయాలతో సంబంధం లేకుండా బడుగు బలహీన వర్గాల అందరికి గత 50 సంవత్సరాలుగా కృషిచేసిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్సీఆర్ రెన్యువల్ చేయకుండా ప్రభుత్వం అడ్డుకోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం మెడలు వంచేందుకు ప్రజలందరూ ఒక్కటిగా తరలివచ్చి వైసీపీ ఆధ్వర్యంలో మార్చి 10వ తేదీన చేపట్టిన ఉద్యమంలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈకార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షులు వన్నూర్ రెడ్డి,సర్పంచులు, మారుతీశ్వరి రామ్మూర్తి, లలిత బొమ్మయ్య,రైతు విభాగం,మండలఅధ్యక్షులు, యాలం.మంజునాథ,దళిత సంఘాల నాయకులు, లక్ష్మణమూర్తి,కాపునాగేందర్ రెడ్డి,ఎలక్ట్రికల్ నాగేంద్ర, కార్పెంటర్ బాబు,రమేష్, అనేకమంది వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.కేశవరెడ్డి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఈ నెల 1వ తేదీ నుంచి 15 వరకు సిపిఐ పార్టీ నిర్వహిస్తున్న ఇంటింటికి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఐదు కల్లు సదా శివనభవన్లో పార్టీ సీనియర్ నాయకులు గన్నే మల్లేష్ అధ్యక్షతన పార్టీ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాడటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, పింఛన్ల సమస్యలు, రైతుల ఇబ్బందులు వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లాలని సూచించారు. ప్రతి కార్యకర్త కనీసం తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని కలుసుకుని పార్టీ విధానాలను వివరించాలని, ప్రజల సమస్యలను నమోదు చేసి పై స్థాయికి పంపించాలని సూచించారు. ప్రజల విశ్వాసం గెలుచుకునేలా వినయంతో వ్యవహరించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం లేని పేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నిర్మాణ వ్యయం పెరిగిన కారణంగా ప్రతి ఇంటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం ఇంటి నిర్మాణం చేసే వరకు అద్దె ఇంట్లో ఉన్న పేదవారికి ప్రభుత్వమే అద్దె చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, గాంధీజీని హత్య చేసిన గాడ్సే పేరు వచ్చే విధంగా వికసిత భారత్ జి రాం జీ పథకాన్ని తీసుకురావడం గ్రామీణ కష్టజీవులకు అన్యాయం చేయడమేనని వారు పేర్కొన్నారు. చట్టానికి పథకానికి



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి కేశవరెడ్డి

చాలా తేడా ఉందని, చట్టమైతే ఉపాధి లేని రోజులలో ఉపాధి పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసే అవకాశం ఉందని, అదే పథకం అయితే డిమాండ్ చేసే పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు. గత 21సంవత్సరాలుగా గ్రామీణ పేదలకు ఎంతో కొంత ఉపాధి కల్పించబడుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జిరాంజీ పథకం రాష్ట్ర ప్రభుత్వాలకు భారంగా ఉంటాదని, ఆ రీత్యా రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఆందోళన చేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశం సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి యం బి చెన్నరాయుడు, నియోజకవర్గం సహాయ కార్యదర్శి బి నాగేంద్ర, సిపిఐ నాయకులు బసవరాజు, ప్రసాద్, సిపిఐ ఉరవకొండ మండల కార్యదర్శి గన్నే మోహన్, మహిళా సమాఖ్య కార్యదర్శి నూర్జహాన్, ఏఐటీయూసీ నాయకులు కృష్ణా, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన సరే..సాంకేతిక సమస్యలను పరిష్కరించండి : ఎస్టియు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : సాంకేతిక సమస్యలను పరిష్కరించకుం డా ఉపాధ్యాధయుల హాజరునిబంధనలను పాఠశాల విద్యాశాఖ కఠినతరం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు గజ్జల హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు రకరకాల బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయున్ని గంటల తరబడి బోధనకు దూరం చేస్తూ సమయపాలన పాటించాలనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెట్వర్క్ సమస్య తీవ్రంగా వేధిస్తున్నదని ఉపాధ్యాయుడు సమయానికి హాజరైన ఫేషియల్ అటెండెన్స్ సమయానికి వేయలేకపోతున్నారని తెలిపారు. సాంకేతిక సమస్యలను పరిష్కరించకుండా మీరు సమయపాలన పాటించాల్సిందే అనడం ఉపాధ్యాయులను మానసిక ఒత్తిడికి గురి చేయడమేనని ఇలాంటి చర్యలను సంఘ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. హక్కుల కోసం, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఉపాధ్యాయులు ఉద్యమ బాట పట్టిన ప్రతిసారి తీవ్ర మానసిక వేదనకు, ఒత్తిడికి గురి చేసే ఇలాంటి చర్యలు ప్రభుత్వాలకు పరిపాటిగా మారాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేసే చర్యలు మానుకోవాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తానని తెలిపారు.



## విజయవాడలో అంగన్వాడీల అరెస్టులకు నిరసనగా కళ్యాణదుర్గంలో ర్యాలీ

### అంబేద్కర్ విగ్రహం ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో ఆందోళన

కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : విజయవాడలో అంగన్వాడీ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేసిన ఘటనకు నిరసనగా కళ్యాణదుర్గంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ర్యాలీగా వెళ్లి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియూ నాయకులు రంగనాథ్, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు తిప్పీరమ్మ, కార్యదర్శి పాతక్క మాట్లాడుతూ విజయవాడలో జరుగుతున్న మహాధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం అర్ధరాత్రి అరెస్టులు చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను లాఠీలతో కొట్టడం వల్ల కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, గ్రాట్యూటీ కల్పించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు ప్రాజెక్టు స్థాయిలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. మార్చి 2న విజయవాడలో నిర్వహించిన మహాధర్నాకు ముందు నాయకులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా సిఐటియూ ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, సిఐటియూ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించమంటే అరెస్టులా?

– ఆగ్రహం వ్యక్తం చేసిన అంగన్ వాడీలు
–సీఐటీయూ ఆధ్వర్యంలో రోడ్డుపై నిరసన



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం లేదని, ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తున్న అంగన్ వాడీ వర్కర్లు, యూనియన్ లీడర్లను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి మేరీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఛలో విజయవాడకు వెళ్లిన వారిని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ఆధ్వర్యంలో మంగళవారం వారు స్థానిక ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద ప్రధాన రహదారిపై గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్లతో పాటు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ, ప్రతి మహిళను పారిశ్రామిక వేత్తగా చెబుతూ, సమస్యల పరిష్కారాన్ని కోరుతున్న అదే మహిళలను అక్రమంగా అరెస్టులు చేయడం దేనికి సంకేతమో కూటమి పెద్దలే సమాధానం చెప్పాలన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి వేతనాలు పెంచాలని ఆందోళన చేస్తున్నారని, గత ప్రభుత్వంలో 42 రోజులు ధర్నాలు చేసినా వైఎస్ జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఆ సందర్భంలో టీడీపీ నాయకులు అంగన్ వాడీలు ధర్నా చేస్తున్న శిబిరాల వద్దకు వచ్చి మీకు మేము అండగా ఉంటామని, మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలు పరిష్కరిస్తామని, మీరందరూ మా ఆడపడచులు అంటూ మాట్లాడి, నేడు అదే ఆడపడచులను కూటమి నాయకులు అరెస్టులు చేయించడం ఏంటని ప్రశ్నించారు. మీరు చేయిస్తున్న అక్రమ అరెస్టులు చూస్తుంటే ఆడపడచుల పట్ల మీకు ఎంతమేర చిత్తశుద్ధి ఉందో అవగతం చేసుకోవచ్చన్నారు. వేతనాలు పెంచమని అడిగితే అరెస్టులు చేయించడం చంద్రబాబు నైజమా? అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, అక్రమంగా అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవిష్యత్తులో అంగన్ వాడీ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాజీలేని పోరాటం చేయడానికి మరోసారి సిద్ధం కావాల్సి వస్తుందని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. ఈ ధర్నాకు సీపీఎం పట్టణ నాయకులు నాగరాజు, మధు, ఆంజనేయులు, నాగరాజు, అశోక్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రాధిక, రుద్రమ్మ, చంద్రకళ, మెహ్రూన్, రుబీనా, మల్లక్క శోభ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కిమ్స్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, డా.జయవర్ధన్ రెడ్డి వేద్ద హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరాన్ని ఈనెల 8వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా డా.జయవర్ధన్ రెడ్డి క్యాన్సర్ సాధారణ లక్షణాలు గురించి తెలుపుతూ.. శరీరంలో గడ్డలు లేదా వాపులు, దీర్ఘకాలంగా నయం కాని గాయాలు, అసాధారణ రక్తస్రావం, అకస్మాత్తుగా బరువు తగ్గడం, నిరంతర దగ్గు లేదా గొంతు సమస్య, మలబద్ధకం లేదా మూత్రంలో మార్పులు, రక్తంలో తెల్ల, ఎర్రకణాలు తగ్గడం, లైపోమా వంటి లక్షణాలు వున్న వారు సంప్రదించగలరనీ తెలిపారు. మహిళల కోసం ఉచిత పరీక్షలు చేస్తున్నట్లు, వాటిలో పాప్ స్మియర్ పరీక్ష, మామోగ్రామ్ పరీక్ష, అల్ట్రాసౌండ్ అబ్డమెన్ పరీక్ష, పురుషుల కోసం పి.ఎస్.ఏ పరీక్ష, ఎక్స్-రే, సి.బి.పి ఈ పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. అందరూ ఈ ఉచిత క్యాన్సర్ పరీక్షల శిబిరంలో పాల్గొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పూర్తి వివరాలకు సెల్ నెంబర్– 9866079850 ను సంప్రదించాలని కోరారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు పనిచేయాలి

– తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని బాలాజీ నగర్ లో ఉన్న తెదేపా కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, కాంట్రాక్టర్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరు సమన్వయం చేసుకొని పనిచేయాలన్నారు. మడకశిర నియోజకవర్గంలో శ్రీరామ్ రెడ్డి పథకం ద్వారా 330 గ్రామాలకు తాగునీరు అందివ్వడం జరుగుతుందని శ్రీరామ్ రెడ్డి ఉద్యోగస్తులు అర్ధాంతరంగా నిలిపివేసిన అన్ని గ్రామాలకు రేపటి నుంచి తాగునీటి సరఫరా ప్రారంభించాలన్నారు. మీ సమస్యలు మా దృష్టికి తీసుకొని వస్తే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. మండలాలలో మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షుల ను శ్రీరామ్ రెడ్డి మండల సూపర్వైజర్లు సమన్వయం చేసుకొని ఏ గ్రామంలో అయితే తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆయన సూచించారు. పని చేస్తున్న సంస్థ మీకు అన్నం పెట్టిన పథకాన్ని విస్మరించకండి, మానవత్వంతో పనిచేసి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. శ్రీరామ్ రెడ్డి తాగు నీటి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల సమస్యలను ఉన్నతాధికారులతో చర్చించి కాంట్రాక్టర్లతో మాట్లాడి పరిష్కరిస్థామన్నారు. కాంట్రాక్టర్ల నుంచి ప్రతినెల జీతం వచ్చే విధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులచే సంప్రదింపులు జరిపి వేరే నియోజకవర్గంలో ఏ విధంగా జీతం ఇస్తున్నారో ఆ విధంగా జీతాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, పట్టణ మండల కన్వీనర్లు, మార్కెట్ యాడ్ చైర్మన్ గురుమూర్తి , సింగల్ విండో అధ్యక్షులు, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ మను, శ్రీరామ్ రెడ్డి తాగునీటి వర్కర్లు పాల్గొన్నారు.

## శాంతియుత దీక్షలపై ప్రభుత్వ చర్యలు.. ప్రజాస్వామ్యానికి మచ్చ




**కదిరి, మేజర్ న్యూస్:** శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న అంగన్వాడి యూనియన్ నాయకులపై మంగళవారం అరెస్టులు జరిపిన ఘటనను సీఐటీయూ ఖండించారు. అంగన్వాడి కార్యకర్తల న్యాయమైన వేతనాల డిమాండ్లకు మద్దతుగా సీఐటీ యూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ టీయూ జిల్లా ఉపాధ్యక్షుల రామకృష్ణ, బాబ్జాన్ మాట్లా డుతూవేతనాలు పెంచాలని శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న మహిళా కార్మికుల పట్ల ప్రభుత్వం కనీస మానవీయ దృక్పథం కూడా ప్రదర్శించక, లైట్లు ఆర్పిటెంట్లు తొలగించడం తగదన్నారు. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధ మైనచర్య అని తీవ్రంగా విమర్శిం చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి బాబ్జాన్, సీఐటీయూ నాయకులు జగన్ సాంబ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు కేఎస్ షానవాజ్

**కదిరి, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు కేఎస్ షానవాజ్ పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యులు, జాతీయ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే 2029 లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని తెలియజేశారు.






## అక్రమ అరెస్టులను ఖండిస్తూ అంగన్వాడీలు రాస్తారోకో

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** తమ న్యాయమైన కోరికలు తీర్చాలని గత కొద్ది రోజులుగా విజయవాడలో అంగన్వాడీ వర్కర్లు న్యాయపోరాటం చేస్తున్న వారిపై పోలీసుల దాడులను, అక్రమ అరెస్టులను ఖండిస్తూ గుంతకల్ అంగన్వాడీ వర్కర్లు మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలోనే స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లు కలిసి రోడ్డు దిగ్బంధం చేసి రాస్తారోకో నిర్వహించారు. వీరికి ఎస్ఎఫ్ఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్ల యూనియన్ అధ్యక్షురాలు రేష్మ మాట్లాడుతూ.. అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడి వర్కర్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. మా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి న్యాయం చేయాలని, అప్పటివరకు పోరాటాలు ఆగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చెందిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




**కదిరి, మేజర్ న్యూస్:** ఆర్టీసీలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు హరి మోహన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పుట్టపర్తిలో రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డిలను కలిసి సమస్యలను విన్నవించారు. రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సౌకర్యం కల్పించి నందుకు ధన్యవాదములు తెలిపారు. జోనల్ కమిటీ తర పున జరిగిన శిక్షణ కార్యక్రమాల్లో కడప అనంతపురం సత్యసాయి జిల్లా, కడప జిల్లాలోని ఉద్యోగులు భారీసంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న నాయకులు ఉద్దేశించి అధ్యక్ష కార్యదర్శులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రనాయకులు శివారెడ్డి, నాగరాజు, శ్రీరామ్ నాయక్,జోనల్ నాయకులు చెన్నారెడ్డి, వినోద్ బాబు, రీజినల్ కార్యదర్శులు షబ్బీర్, సుధాకర్, శివరాం, ప్రతాప్, సుధాకర్ పాల్గొన్నారు.

# బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిందనూరు నాగరాజు

## అనంతపురం బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆహ్వానం, సన్మానం



**అనంతపురం, మేజర్ న్యూస్ మార్చి 03:** బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజు నియమించి, నియామక పత్రం అందజేసిన బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు అయిన బందెల గౌతమ్ కుమార్. బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చిందనూరు నాగరాజు ఈరోజు ప్రధాన కార్యదర్శి హోదాలో అనంతపురం జిల్లా విచ్చేయు సందర్భంగా అనంతపురం జిల్లా బీఎస్పీ అధ్యక్షులు కాసాని నాగరాజు ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజు అధ్యక్షతన ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హోదాలో జిల్లాకు మొట్టమొదటిసారిగా విచ్చేసిన చిందనూరు నాగరాజు కు బీఎస్పీ క్యాడర్ ఘనంగా ఆహ్వానం పలికారు, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా నలువైపుల నుంచి అధిక సంఖ్యలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. రాష్ట్ర క్యాడర్ నుంచి రాష్ట్ర కార్యదర్శి అంపావతిని గోవిందు, రాష్ట్ర భాయిచార కమిటీ కన్వీనర్ చంద్రమహేశ్ హాజరు కావడం విశేషం....



బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి అంకె కుల్లాయప్ప, అడ్వైజరీ కమిటీ మెంబర్ హరిప్రసాద్, అనంతపురం నియోజకవర్గం అధ్యక్షులు జిలాన్ భాష, నరేంద్ర బాబు, నాగరత్నమ్మ రాప్తాడు, పాల్గొన్నారు. బిఎస్పీ రాయదుర్గం నియోజకవర్గం నుంచి కృష్ణ ఇంచార్జి, జయచంద్ర అధ్యక్షులు, పకృద్దీన్ ఉప అధ్యక్షులు,తిప్పేస్వామి కార్యదర్శి, వన్నూరుస్వామి, వెంకటేష్,తిప్పేస్వామి పాల్గొన్నారు. వైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు నగరూరు చంద్ర మహేష్, చెక్క నాగేంద్ర, గార్లదిన్నె సురేష్, కందూరు విజయకుమార్, బేకరీ శ్రీనివాసులు, హంపాపురం బాబు, గంగినేపల్లి దినేష్, మాదాలం సురేష్, కురిడి వెంకటేష్, ఇల్లూరి సురేష్ కుప్పం శ్రీనివాసులు పాల్గొన్నారు. ఎస్సీ జన సంఘం నేత దాసగానికుల్లాయప్ప, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కెపి నారాయణ స్వామి, ఐఎంఐ భాషా, జై భీం గట్టు రామాంజినేయులు, సీనియర్ మాజీ బిఎస్పీ నాయకులు బికెఎస్ ఆనంద్, బాలరాజు, మల్లోబులేసు, నాగభూషణం, రాజేశ్వరి, బాంసెఫ్ నాయకులు ఆదినారాయణ, జగదీష్, ఆదినారాయణ, ఆరిఎఫ్ నాయకులు రామక్రిష్ణ, ముత్యాలు, ఎస్కె యూనివర్సిటీ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మరీ ముఖ్యంగా చిందనూరు నాగరాజు ప్రధాన కార్యదర్శి అయిన సందర్భంగా జిల్లాలో ఆయనను అభిమానించే స్నేహితులు, సన్నిహితులు, ఆయనతో పాటు ఉద్యమాల్లో కలిసి పనిచేసిన చాలామంది ప్రజాసంఘం నాయకులు, సామాజిక ఉద్యమ నేతలు, మైనార్టీ నాయకులు, మరీ ముఖ్యంగా వైశ్య సామాజిక వర్గానికి సంబంధించిన వైశ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనను పూల మాలలు, శాలువాలతో, బుకేలతో, మహనీయుల చిత్రపటాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు.... తరువాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ బీఎస్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిందనూరు నాగరాజును నియమించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని, పార్టీకి చిందనూరు నాగరాజు చేసిన సేవలను గుర్తించి, ఆయనపై నమ్మకం ఉంచి అత్యంత కీలకమైన బాధ్యతలు ఆయనకు అప్పగించడం చాలా గొప్ప పరిమాణం అని కొనియాడారు. ఈ కీలక బాధ్యతలు అందించడం మేము అందరూ ఆహ్వానిస్తున్నామని, పార్టీ బలోపేతానికి కచ్చితంగా తమ వంతు కృషి చేస్తామని, చిందనూరు నాగరాజు నాయకత్వాన్ని బలపరుస్తూ, పార్టీని బలోపేతం చేస్తామని, బెహెన్ కుమారి మాయావతి కల్పించిన ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, పార్టీ కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించడంతోపాటు, పార్టీ వైపు ఇంకా చాలా మంది వచ్చే విధంగా, పార్టీతో కలిసి పని చేసే విధంగా తామందరం ఎప్పుడు సిద్ధంగా ఉంటామని, తమ యొక్క అభిప్రాయాన్ని తెలియజేశారు. అదేవిధంగా ప్రజా సంఘ నాయకులు సామాజిక ఉద్యమ నాయకులు మైనారిటీ నాయకులు వైశ్య సామాజిక వర్గ నాయకులు మాట్లాడుతూ చిందనూరు నాగరాజు చేసిన కృషికి, సేవకు, పార్టీ గుర్తించి ఆయనకు అత్యంత కీలకమైన బాధ్యతలు అందించడం చాలా గొప్ప విషయమని బహుజన సమాజ్ పార్టీ చాలా గొప్ప పార్టీ అని ఇలాంటి గొప్ప జాతీయ పార్టీలో వైశ్యులకు ప్రధాన కార్యదర్శి గా నియమించిన బిఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మరియు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహెన్ కుమారి మాయావతికి మరియు జాతీయ కో ఆర్డినేటర్లకు, రాష్ట్ర కోఆర్డినేటర్లకు, మరీ ముఖ్యంగా రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..

కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ నాపైన నమ్మకంతో నన్ను బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ బెహెన్ కుమారి మాయావతి ఆదేశాల అనుసారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు నిజాయితీగా, నిబద్ధతగా పార్టీ కోసం పని చేస్తానని, పార్టీ బలోపేతానికి తాను శాయశక్తుల కృషి చేస్తానని, అంతేకాకుండా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిచే విధంగా కచ్చితంగా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్పొరేటర్లు కచ్చితంగా గెలిపించి తీరుతానని తెలియజేశారు . ముఖ్యంగా ఈ రోజు బహుజన నాయకులు ఈ కార్యక్రమానికి విచ్చేసి చిన్న నూరు నాగరాజు గారి నాయకత్వాన్ని బలపరుస్తామని బహుజన సమాజ్ పార్టీని బలపరుస్తామని బహుజన్ సమాజ్ పార్టీకి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాలు అండదండగా ఉంటాయని తెలియజేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులకు ఆయన పదే పదే ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘాల నాయకులు ఎంతోమంది బాబా సాహెబ్అంబేద్కర్ ఆలోచన విధానానికి కట్టుబడి ఇతర పార్టీలతో మమేకం కాకుండా బహుజన సిద్ధాంతాన్ని అనుసరిస్తూ ఎన్నో సంవత్సరాలుగా బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తున్న సంఘాల నాయకులు ఈరోజు రావడం బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతానికి కృషి చేస్తామని మాట్లాడడం నాకు ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. అందరిని కలుపుకొని బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాం ముఖ్యంగా బహుజన సిద్ధాంతానికి కట్టుబడిన నాయకులకు పదేపదే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన చిందనూరు నాగరాజు....

ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న బిఎస్పీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరీ ముఖ్యంగా యువకులు, ఉద్యోగసంఘాల నాయకులు, బాంసెఫ్ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు, మైనారిటీ నాయకులు వైశ్య సామాజిక వర్గానికి చెందిన నాయకులు, మహిళా నాయకురాల్లు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు ప్రత్యేక జై భీమ్ లు తెలియజేశారు..

# అంగన్వాడీలకు న్యాయం చేయాలని రాస్తారోకో



**పెనుకొండ టౌన్, మేజర్ న్యూస్:** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజయవాడలో శాంతియుతంగా దీక్షలు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేయడానికి ఖండిస్తూ మంగళవారం పెనుగొండ పట్టణం లోని అంబేద్కర్ పోటీలు నందు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వం, హక్కుల కోసం పోరాడుతున్న మహిళలను అరెస్ట్ చేయడం అమానుషమని నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. అరెస్టులతో ఉద్యమాన్ని అణచి వేయాలనే ప్రయత్నాలు ఫలించవని, అంగన్వాడీల పోరాటం మరింత ఉద్ధృతమవుతుందని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే నిర్బంధాల నుంచి విడుదల చేసి, కేసులను ఉపసంహ రించుకోవాలని గట్టిగా డిమాండ్ చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రాస్తారోకో చేస్తున్న సిఐటియు నాయ కులకు, అంగ న్వాడి కార్యకర్తలకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేశారు.కార్యక్రమంలో సిపిఎంజిల్లా కమిటీ సభ్యులు హరి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, మండల నాయకులు నరసింహ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గంగాధర, వెంకట రాముడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి బావమ్మ,కోశాధికారి మాబున్నీస, నాయకురాలు సావిత్రమ్మ, లక్ష్మిదేవి, సరస్వతి, మాలతి, నాగమణి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# వరి ట్రాక్టర్ 'శౌర్య' ఆవిష్కరణ..




**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** వ్యవసాయ యంత్రాలు, నిర్మాణ పరికరాల తయారీలో అగ్రగామి సంస్థ అయిన ఎస్కార్ట్స్ కుబోట లిమిటెడ్ పవర్ ట్రాక్ శౌర్య పేరుతో కొత్త సౌత్ స్పెషల్ వరి ట్రాక్టర్ సిరీస్ ను విడుదల చేసినట్లు ఎస్కార్ట్స్ కుబోట చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ నిఖిల్ నంద తెలిపారు. ఈ సిరీస్ లో 39 హెచ్పి నుండి 52 హెచ్పీ విభాగాలలో ఐదు వేర్వేరు రకాలను అందుబాటులోకి తెచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక వంటి దక్షిణాది రాష్ట్రాలలోని వరి సాగు ప్రాంతాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొట్టమొదటి వరి, మాగాణి ప్రత్యేక సిరీస్ ఇది. పవర్ ట్రాక్ బ్రాండ్ ద్వారా ఈ రకమైన ప్రత్యేక శ్రేణిని పరిచయం చేయడం ఇదే తొలిసారి. దీని ద్వారా కీలకమైన వ్యవసాయ యాంత్రీకరణ విభాగంలో కంపెనీ తన ఉనికిని మరింత బలోపేతం చేసుకుంటోందని తెలిపారు. పవర్ ట్రాక్ శౌర్య సిరీస్ దక్షిణ భారతదేశంలోని అన్ని ఆదికృత పవర్ ట్రాక్ డీలర్ షిప్ ల వద్ద అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## వక్కలిగ కులస్తుల డైరెక్టర్‌గా

# ఉల్లేకెర త్యాగరాజు ఎంపిక

**అగళి మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన అగళి లోమండల వ్యాప్తంగా ఉన్న కుంచిటిగ వక్కలిగ కులస్తులు సోమవారం స్థానిక శనిమహత్మని దేవాలయం వద్ద గల కళ్యాణమండపంలో సమావేశమై రెండు పంచాయతీలకు ఒక డైరెక్టర్ ను ఎన్నుకునే విదానంలో అగళి మండలానికి సంబంధించిన ఆరు మంది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఇందులో భాగంగాఉల్లేకెర గ్రామపంచాయతీకి త్యాగరాజు, ఇరిగేపల్లి గ్రామపంచాయతీ కి గాను శ్రీనివాస్ ,రామనపల్లి బసవరాజు, డొక్కలపల్లి తిప్పేస్వామి, కంబదపల్లి జయరామప్ప,పి.బ్యాడిగెర వన్నేష్ గౌడ్ అను వారిని ఎన్నుకుని ఘనంగా సన్మానించారు. ఎన్నికైన డైరెక్టర్లు నియోజకవర్గమైన మడకశిరలో జరిగే అధ్యక్షుడు ఎన్నికలో పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన డైరెక్టర్లు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి డైరెక్టర్లుగా ఎన్నుకొన్న కుల బంధువులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా ఒక్కలిగల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన డైరెక్టర్లు తెలిపారు.




# అంగన్వాడీలపై దాడి అమానుషం

.. సీఐటీయూ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తమ కనీస హక్కుల సాధన కోసం సోమవారం విజయవాడలో ధర్నా కార్యక్రమానికి హాజరైన అంగన్వాడి పై ప్రభుత్వం నిరంకుశంగా, అమానుషంగా దాడి చేసి అక్రమ అరెస్టులకు పాల్పడడం దారుణమని మంగళవారం సిఐటియు నాయకులు స్థానిక జాతీయ రహదారిపై నిరసన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస హక్కులు, సౌకర్యాలు, వేతనాల సాధన, తమ ఇబ్బందులు పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావడానికి ప్రభుత్వ అనుమతి తో శాంతి యుతంగా ధర్నా నిర్వహించాలని తరలిరాగా, ప్రభు త్వం తెల్లవారుజామున విద్యుత్ సరఫరా నిలిపివేసి అమానుషంగా అంగన్వాడీలపై దాడులు నిర్వహించి అరెస్టు




చేయడం జరిగిందని వారన్నారు. ఎన్నికల సమయంలో కూటమి నాయకులు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా దౌర్జన్యాలకు పాల్పడడం దారుణమన్నారు. అంగన్వాడీల మెరుగైన జీవన విధానానికి, విధి నిర్వహణకు అవసరమైన సహాయం అందించాల్సిన ప్రభుత్వం అమానుషంగా ప్రవర్తించిం దన్నారు. ప్రభుత్వం తక్షణమే అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబ్జాన్ , కో కన్వీనర్ ముస్తఫా, అంగన్వాడి నాయకులు రజియా, శ్రీదేవి పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్సీ, విద్యారంగ సమస్యల విషయంలో కాలయాపన చేస్తామంటే

# కుదరదు..!

**ఏపీటీఎఫ్ 1938 రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకటసుబ్బయ్య**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ 1938 రాష్ట్రవ్యాప్త ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా చేశారు. కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ రివర్స్ పి ఆర్ సి తో నష్టపోయి కూటమి ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన ప్రభుత్వం కూడా మొండి చేయి చూపుతుంది. 12 వ పిఆర్సి విషయంలో ఇప్పటికే 30 నెలలు నష్టపోతున్న ఉపాధ్యాయ ఉద్యోగులు కనీసం కమిటీ కూడా నోచుకోకపోవడం బాధాకరమన్నారు. గత ఎన్నికల హామీలు మరో ఎన్నికల వరకు కాలయాపన చేస్తాము అంటే కుదరదని మరో బి ఆర్ టి ఎస్ ఉద్యమం పునరావృతం అవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ





ప్రభుత్వముగా చెప్పుకుంటూ నే విద్యారంగ సమస్యలను కూటమి ప్రభుత్వం గాలి కొదిలేసిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తర్వాత పాలకులు మరిచిపోవడం పరిపాటిగా మారిందని ప్రభుత్వం ఏదైనా నష్టపోతున్నది ఉద్యోగ ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులను సంఘటితం చేయడం ద్వారా ఉద్యమాలు రూపకల్పన చేయడం ద్వారా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించు కోవాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉన్నతాధికారులు చర్యలు బోధ నేతల కార్యక్రమాలు విద్యా వ్యవస్థను తిరుగమనం వైపు తీసుకొని పోతున్నాయని విద్యలో బోధనేతర కార్యక్రమాల ప్రభావాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అనేక డిమాండ్లతో నినాదాలతో హోరెత్తించారు.

డిమాండ్ల తక్షణ పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించాలి పరిష్కారాలు చూపించాలి లేనిపక్షంలో ఉద్యమ కార్యాచరణను తీవ్రతరం చేస్తామని నిరసన ధర్నా పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాష్ట్ర ఐఫియా సభ్యులు సత్యప్రసాద్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డి,జిల్లా పూర్వ అధ్యక్షులు వెంకటరెడ్డి, రవీంద్ర, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పోతలయ్య, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజనేయులు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు వజీర్, జిల్లా కార్యదర్శి అశోక్ నాయక్, , జిల్లా నాయకులు నాగరాజు, నరసింహులు, హనుమప్ప, సాకే భాస్కర్, నాగరాజు, పెన్షనర్ అసోసియేషన్ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## అనంతపురంలో యువకుల హల్చల్!!

## వన్‌టౌన్ పోలీసుల కఠిన హెచ్చరిక!!

**రాజు రోడ్డులో యువకుల అసభ్య ప్రవర్తన, పోలీసుల అదుపులో ఇద్దరు, కౌన్సిలింగ్‌తో హెచ్చరిక**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని రాజు రోడ్డులో ఇద్దరు యువకులు అర్ధనగ్నంగా మధ్యమధ్యలో రోడ్డుపై నిలబడి స్థానికులను, దారిన వెళ్లే ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ స్వైర విహారం చేసిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. ముఖ్యంగా గత రాత్రి అటుగా వెళ్తున్న మహిళలను వేధించడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
స్థానికుల సమాచారంతో వెంటనే స్పందించిన, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని యువకులను అదుపులోకి తీసుకున్నారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టినట్లు సమాచారం. ఇద్దరు యువకులు గత రాత్రి మహిళలను వేధించడంతో వారి బంధువులు వచ్చి తీవ్రంగా మందలించినట్లు తెలిసింది. అయితే, ఆ విషయం మనసులో పెట్టుకున్న యువకులు ట్రావెల్స్ సమీపంలోని టిఫిన్ సెంటర్ వద్ద మళ్లీ గొడవకు దిగుతూ రోడ్డుపై హల్చల్ సృష్టించారు. ఈ నేపథ్యంలో వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకుని యువకులను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పూర్తి స్థాయి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. స్థానికులు పోలీసుల తక్షణ స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, నగరంలో శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగించాలని కోరుతున్నారు.

## ఐ ఎన్ టి ఎస్ ఓ రెండవ లెవెల్ ఫలితాలలో

## శ్రీ చైతన్య విద్యార్థుల

# విజయభేరి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఐ ఎన్ టి ఎస్ ఓ రెండవ లెవెల్ ఫలితాలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా గ్రాండ్ ప్రైజులు, కాన్సోలేషన్ ప్రైజెస్, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్స్ సాధించి అనంతపురం జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్ర గ్రామిగా నిలిపారని శ్రీ చైతన్య విద్యాసంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. మంగళవారం స్థానిక కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ఏజీఎం సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి బహుమతులను గెలుచుకున్న విద్యార్థులను అభినందించారు. అనంతరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఐ ఎన్ టి ఎస్ రెండవ లెవెల్ ఫలితాలలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందినటువంటి 13 మంది విద్యార్థులు గ్రాండ్ ప్రైజుల కింద లాప్టాప్ లు, గోల్డ్ మెడల్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు గెలుచుకున్నారని, 18 మంది విద్యార్థులు మొదటి బహుమతిగా ట్యాబులను, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు, 32 మంది విద్యార్థులు రెండవ బహుమతి, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు,41 మంది విద్యార్థులు మూడవ బహుమతి, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు, 45 మంది విద్యార్థులు నాలుగవ బహుమతి, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు, 63 మంది విద్యార్థులు 5వ బహుమతి, గోల్డ్ మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు, 1159 మంది విద్యార్థులు కాన్సోలేషన్ ప్రైజెస్ , గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్లు,167 మంది విద్యార్థులు స్పెషల్ ప్రైజు మరియు గోల్డ్ మెడల్స్, 1899 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ మొత్తంగా 3437 సిసి టివి విద్యార్థులు బహుమతులు, గోల్డ్ మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు సాధించారని తెలియజేశారు. శ్రీ చైతన్య మేనేజ్మెంట్ యొక్క పటిష్టమైన పాఠ్యప్రణాళిక, అత్యంత నైపుణ్యవంతులైన ఉపాధ్యాయులు, అంకుటిత దీక్ష కలిగిన విద్యార్థులు వారి ప్రిపరేషన్ విధానాలే ఇంతటి ఘన విజయానికి కారణాలు అయ్యాయని అన్నారు. ఇలాంటి ఘనవిజయాలు విద్యార్థులు సాధించడానికి తగిన సహకారం మరియు తోడుపాటును అందించడంలో శ్రీ చైతన్య మేనేజ్మెంట్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు మాకు అత్యద్భుతంగా సహకారం అందించినటువంటి తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించడానికి ఇలాంటి ఘన విజయాలు చాలా ఉపకరిస్తాయని, వీటి స్ఫూర్తితో మునుముందు అనేక ఘన విజయాలు సాధిస్తామని ధీమాతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కోఆర్డినేటర్లు, డీన్లు, ఇన్చార్జులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.